తెలంగాణ
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | శుక్రవారం-06- జూన్ - 2025 | సంపుటి : 3 | సంచిక : 11 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

# తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ కీలక నిర్ణయాలు

**ఉద్యోగుల డిమాండ్లు, అభివృద్ధి పనులపై నిర్ణయాలు**

**2 డీఏలు చెల్లించేందుకు కేబినెట్ ఆమోదం**

- ఉద్యోగుల సమస్యలపై విశ్లేషణ
- హెల్త్‌కేర్ ట్రస్ట్ ఏర్పాటు
- పదోన్నతులు & డీపీసీ సమావేశాలు
- మెడికల్ ఇన్‌వాలిడేషన్ కమిటీ ఏర్పాటు
- జీవో 317లో మార్పులు
- నాన్-సెక్రటరియేట్ కోటా అమలు
- పదవీవిరమణ ఉద్యోగుల పునర్నియామకంపై నిర్ణయం
- గ్రామ కార్యదర్శుల పోస్టుల అప్‌గ్రేడ్
- బదిలీ అయిన ఉద్యోగులకు సొంత జిల్లా అవకాశం
- అంగన్‌వాడీ పదవీవిరమణ ప్రయోజనాలు పెంపు
- అద్దె వాహనాల బిల్లుల చెల్లింపు
- ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి మన్మోహన్‌సింగ్ పేరు
- రోడ్ల అభివృద్ధికి హైబ్రీడ్ యాన్యూటీ మోడ్
- హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణ



హైదరాబాద్ (తెలంగాణ ముచ్చట్లు)

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2 డీఏలు (కరువు భత్యం) చెల్లించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. 2023 జనవరి 1 నుంచి బకాయి ఉన్న డీఏలలో ఒక డీఏను తక్షణమే చెల్లించాలని నిర్ణయించింది. నాటి నుంచి ఇప్పటివరకు చెల్లించాల్సిన డీఏ బకాయిలను 28 వాయిదాల్లో చెల్లించనుంది. ఇక మరో డీఏను 6 నెలల తర్వాత చెల్లించనుంది. వచ్చే ఏప్రిల్‌లో దీనిపై ప్రకటన చేయనుంది. ఉద్యోగులకు 5 పెండింగ్ డీఏలను ప్రభుత్వం చెల్లించాల్సి ఉండగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ప్రస్తుతానికి రెండు డీఏలపైనే కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో సమావేశమైన మంత్రివర్గం ఈ మేరకు పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుంది.

సాయంత్రం 4:30 నుంచి రాత్రి 9:30 గంటల వరకు జరిగిన ఈ సమావేశంలో ఉద్యోగులకు సంబంధించిన అపరిష్కృత సమస్యలపై విస్తృతంగా చర్చించి సానుకూల నిర్ణయాలు తీసుకుంది. ఉద్యోగుల సమస్యలపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘానికి నేతృత్వం వహించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. మంత్రివర్గ సమావేశం అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి సచివాలయంలో విలేకరులకు వివరాలను వెల్లడించారు.

**ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘ చర్చ..**

ఉద్యోగ సంఘాలతో జరిపిన చర్చల వివరాలను డిప్యూటీ సీఎం భట్టి కేబినెట్‌కు నివేదించారు. ఉద్యోగుల డిమాండ్లపై మే 6న ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారుల కమిటీ తమ నివేదికను సమర్పించింది. ఉద్యోగుల 57 డిమాండ్లను పరిశీలించిన మంత్రివర్గం.. అధికారుల కమిటీ నివేదిక ప్రకారం కొన్ని అంశాలను ఆమోదించి మిగిలిన వాటిని పరిశీలనకు స్వీకరించింది.

ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను ఇకపై ప్రతి నెలా క్రమపద్ధతిలో చెల్లించాలని నిర్ణయించింది. ప్రతి నెలా రూ. 700 కోట్లకు తగ్గకుండా బిల్లులు చెల్లించనుంది. ఉద్యోగుల హెల్త్ కార్డులకు సంబంధించి మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగ సంఘాల అభ్యర్థన మేరకు హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రతి ఉద్యోగి నుంచి నెలకు రూ. 500 వసూలు చేయడంతోపాటు సమాన మొత్తాన్ని ప్రభుత్వ వాటాగా ట్రస్ట్‌కు చెల్లించనుంది. ట్రస్ట్ చైర్మన్‌గా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యవహరించనుండగా ఇతర అధికారులు, ఉద్యోగుల ప్రతినిధులు సభ్యులుగా ఉండనున్నారు.

మిగతా 2లో..



## దేశంలో పెరుగుతున్న కరోనా కేసులు.. ఏడుగురు మృతి

న్యూఢిల్లీ, (తెలంగాణ ముచ్చట్లు)

దేశంలో కరోనా కేసులు భారీగా పెరుగుతున్నాయి. 24 గంటల్లోనే 1,238 కొత్త కరోనా కేసులు నమోదుకాగా ఏడుగురు మృతి చెందారు. భారత్‌లో ప్రస్తుతం 4,866 యాక్టివ్ కేసులున్నాయని పేర్కొన్నారు. కరోనాతో మహారాష్ట్రలో ముగ్గురు, ఢల్లీలో ఇద్దరు, కర్నాటకలో ఇద్దరు చనిపోయారు. చాపకింద నీరులా దేశ వ్యాప్తంగా కరోనా వైరస్ మళ్లీ విస్తరిస్తోంది. అనంతపురం జిల్లాలో తొలి కరోనా కేసు నమోదైంది. పాతూరుకి చెందిన ఓ మహిళకు కరోనా వైరస్ సోకగా ఆస్పత్రిలో చేర్చాలని వైద్యుల సూచించారు. హోమ్ ఐసోలేషన్‌లో ఉంటానని వైద్యులకు సదరు మహిళ చెప్పింది.

## పేదల అభివృద్ధే ఎన్డీయే లక్ష్యం: మోదీ

న్యూఢిల్లీ, (తెలంగాణ ముచ్చట్లు)



దేశంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీయే) ప్రభుత్వం ముందుకెళ్తోందని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. స్వయం సమృద్ధ, సమీకృత భారత్ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఆత్మగౌరవంతో జీవించే అవకాశం ప్రతి పౌరుడికీ లభించాలన్నదే తమ ఆశయమని వివరించారు.

ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పేదల జీవితాల్లో పెనుమార్పు తీసుకొచ్చాయని హర్షం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ పదవీ కాలం ఈ నెల 9వ తేదీ నాటికి 11 ఏళ్లు పూర్తి కానుంది. మూడో టర్మ్‌లో తొలి ఏడాది పదవీ కాలాన్ని పూర్తి చేసుకోబోతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన గురువారం 'ఎక్స్'లో పోస్టు చేశారు.

"పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల్ యోజన, జన్‌ధన్ యోజన, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలతో ప్రజలకు పక్కా నివాస గృహాలు, వంట గ్యాస్, బ్యాంకింగ్, ఆరోగ్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ)తో చివరి లబ్ధిదారుడికి సైతం మేలు జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగయ్యాయి. ఇప్పటిదాకా ప్రభుత్వం చేపట్టిన చర్యలతో 25 కోట్ల మందికిపైగా ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారు. గత 11 ఏళ్లలో మా ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు తెలియజేస్తాం. నేరుగా వారి వద్దకే వెళ్తాం" అని ప్రధాని మోదీ వెల్లడించారు.

మన భూగోళాన్ని కాపాడుకుందాం...

మనం నివసిస్తున్న ఈ భూగోళాన్ని కాపాడుకొనేందుకు ప్రయత్నాలు మరింత వేగవంతం చేయాలని ప్రధాని మోదీ ప్రజలకు పిలుపునిచ్చారు. భూమిని రక్షించుకొనే విషయంలో అన్ని రకాల సవాళ్లను ఉమ్మడిగా ఎదుర్కోవాలని చెప్పారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా 'ఎక్స్'లో పోస్టుచేశారు.

మిగతా 2లో..



## కేసీఆర్ హయాంలో హరిత విప్లవం

- హరితహారం ద్వారా హరిత విప్లవం
- అటవీ విస్తీర్ణం 24% నుంచి 31%కు పెంపు
- 250 కోట్ల మొక్కలు నాటి హరిత తెలంగాణ
- హరితనిధి కుదింపు పై కాంగ్రెస్ సర్కార్‌పై విమర్శ
- హెచ్‌సీయూ చెట్ల నరికి పర్యావరణానికి హాని
- సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం అటవీ పునరుద్ధరణ డిమాండ్

హైదరాబాద్: (తెలంగాణ ముచ్చట్లు)

కేసీఆర్ హయాంలో చేపట్టిన హరితహారం కార్యక్రమం తెలంగాణలో హరిత విప్లవాన్ని సృష్టించిందని మాజీ మంత్రి హరీశ్‌రావు గుర్తుచేశారు. ఆయన ముందుచూపుతో చేపట్టిన ఈ కార్యక్రమంతో రాష్ట్రంలో 24 శాతంగా ఉన్న అటవీ విస్తీర్ణం 31 శాతానికి పెరిగిందని పేర్కొన్నారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం హరీశ్‌రావు గత బీఆర్ఎస్ ప్రభుత్వం పర్యావరణకు చేపట్టిన చర్యలను ఎక్స్ వేదికగా పంచుకున్నారు. మొత్తంగా 250 కోట్ల మొక్కలు నాటి హరిత తెలంగాణగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. 'నాడు మేం ఆకుపచ్చని తెలంగాణగా సాకారం చేసి చూపాం.. అది మా దృఢ సంకల్పానికి, దార్శనికతకు నిదర్శనం' అని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ సర్కారు మాత్రం పర్యావరణ పరిరక్షణపై తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. రూ.36 కోట్లు ఉన్న హరిత నిధిని రూ.17 కోట్లకు అంటే 53 శాతానికి తగ్గించడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు.

మిగతా 2లో..

## ఎమ్మెల్యే మాగంటికి తీవ్ర అస్వస్థత

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అస్వస్థత
- ఇంట్లో స్పృహ తప్పి పడిపోయిన ఎమ్మెల్యే
- కార్డియాక్ అరెస్ట్‌తో ఆస్పత్రికి తరలింపు
- సీపీఆర్‌తో కొద్దిగా కోలిక
- గుండె నిపుణుల పర్యవేక్షణలో చికిత్స
- ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితి విషమం



2లో..

## పర్యావరణాన్ని పరిరక్షిద్దాం... భవిష్యత్ ప్రపంచాన్ని కాపాడుదాం

- ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రభుత్వం, ప్రజలు సంయుక్త కృషి అవసరం
- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- పీసీబీ కార్యాలయంలో వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే వేడుకల్లో పాల్గొన్న మంత్రి

హైదరాబాద్: (తెలంగాణ ముచ్చట్లు)

పర్యావరణాన్ని పరిరక్షించుకొని... భవిష్యత్ ప్రపంచాన్ని కాపాడుకోవాల్సిన అవసరం, బాధ్యత... మన అందరిపై ఉందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. యావత్ ప్రపంచానికే సవాలుగా మారిన ప్లాస్టిక్ మహమ్మారి నిర్మూలనకు తెలంగాణ ప్రభుత్వం, ప్రజలు సంయుక్త కృషి అవసరం ఆమె అభిప్రాయపడ్డారు.మనం అందరం కలిసి మన పర్యావరణాన్ని రక్షించుకోవాలి సంరక్షించుకోవాలనే బాధ్యతను ఈ వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ఇదొక విప్లవాత్మకమైన చర్యగా తాను అభివర్ణిస్తున్న అని చెప్పారు.




మిగతా 2లో..

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ కీలక నిర్ణయాలు

(మొదటి పేజీ తరువాయి)



ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా ట్రస్ట్ ద్వారా వైద్యసదుపాయం కల్పించనున్నారు. ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడానికి ఏటా సెప్టెంబర్‌లో శాఖాపరమైన పదోన్నతుల కమిటీ (డీపీసీ) సమావేశం నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. ఇక జిల్లా, రాష్ట్ర స్థాయిలో మెడికల్ ఇన్‌వ్యాలిడేషన్ కమిటీ ఏర్పాటు చేయాలన్న మరో కీలక డిమాండ్‌ను మంత్రివర్గం ఆమోదించింది. జాయింట్ స్టేట్ కౌన్సిల్, అసోసియేషన్లను గుర్తించేందుకు ఒప్పుకుంది. జీవో 317లో ఇంకా కొన్ని కేటగిరీలను చేర్చాలని నిర్ణయం తీసుకుంది.

సచివాలయంలో ప్రస్తుతం పూర్తిగా సెక్రటరియేట్ సర్వీసెస్ ఉద్యోగులే పనిచేస్తుండగా ఇకపై 12.5 శాతం నాన్ సెక్రటరియేట్ సర్వీసెస్ కోటాను అమలు చేయాలనే మరో డిమాండ్‌ను మంత్రివర్గం ఆమోదించింది. పదవీవిరమణ పొందిన ఉద్యోగులను మళ్లీ నియమించరాదనే మరో డిమాండ్‌ను మంత్రివర్గం ఆమోదించింది. గ్రామ కార్యదర్శి పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించింది. ఎన్నికల సందర్భంగా ఇతర జిల్లాలకు బదిలీ అయిన ఉద్యోగులను సొంత జిల్లాలకు తిరిగి పంపించేందుకు అంగీకరించింది. జిల్లా పరిషత్‌లో పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాల పూర్తితోపాటు నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటు డిమాండ్లకు సైతం సమ్మతి తెలిపింది. అంగన్‌వాడీల పదవీవిరమణ ప్రయోజనాలను రూ. 2 లక్షలకు పెంచింది. ఉద్యోగుల అద్దె వాహనాల పెండింగ్ బిల్లుల చెల్లింపుతోపాటు వాహనాల అద్దెల పెంపునకు ఆమోదం తెలిపింది.

**మరికొన్ని నిర్ణయాలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేసిన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పేరు పెట్టాలని నిర్ణయించింది.

స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ)కు రూ. 10 లక్షల ప్రమాద బీమా పథకాన్ని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అమల్లోకి తెచ్చింది. బీమా కంపెనీలకు చెల్లించాల్సిన ప్రీమియం భారం కాకుండా ప్రభుత్వమే నేరుగా బాధితులకు రూ. 10 లక్షలు చెల్లించాలని నిర్ణయించింది. ఇప్పటివరకు 385 మంది మరణించగా రూ. 38.5 కోట్ల చెల్లింపులకు మంత్రివర్గం ఆమోదించింది.

హైబ్రీడ్ యాన్యూటీ మోడ్ (హామ్) కింద రాష్ట్రంలోని అన్ని (పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ) రోడ్లను అభివృద్ధి చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. తొలి దశ కింద 7,947 కి.మీ. పంచాయతీరాజ్, 5,190 కి.మీ. ఆర్ అండ్ బీ రోడ్లు కలిపి మొత్తం 13,137 కి.మీ. రోడ్లను అభివృద్ధి చేయనుంది. పంచాయతీరాజ్ రోడ్లకు రూ. 16,780 కోట్లు, ఆర్ అండ్ బీ రోడ్లకు రూ. 16,414 కోట్లు ప్రభుత్వం ఖర్చు పెట్టనుంది. వచ్చే రెండున్నరేళ్లలో రోడ్ల నిర్మాణం పూర్తి చేయనుండగా 15 ఏళ్లపాటు నిర్వహణ బాధ్యతలను ఏజెన్సీలకే ప్రభుత్వం అప్పగించనుంది. పార్లమెంట్ స్థానాన్ని ఒక యూనిట్‌గా లేదా ఉమ్మడి జిల్లాలవారీగా ఒక్కో జిల్లాను ఒక్కో ప్యాకేజీగా విభజించి రోడ్ల అభివృద్ధి చేయాలని నిర్ణయం.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో రూ. 19,579 కోట్లతో అంచనాలతో హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణ చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. కారిడార్-1లో భాగంగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి ఫ్యూచర్ సిటీ వరకు 39.6 కి.మీ., కారిడార్-2లో భాగంగా జూబ్లీ బస్‌స్టేషన్ నుంచి మేడ్చల్ వరకు 24.5 కి.మీ., కారిడార్-3లో భాగంగా జూబ్లీ బస్‌స్టేషన్ నుంచి శామీర్‌పేట్ వరకు 22 కి.మీ. కలిపి మొత్తం 86.1 కి.మీ. కారిడార్‌ను నిర్మించనుంది. ఈ మేరకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ ఈ విషయంలో కేంద్రాన్ని ఒప్పించాలని మంత్రి పొంగులేటి కోరారు.





## పేదల అభివృద్ధే ఎన్డీయే లక్ష్యం: మోదీ

(మొదటి పేజీ తరువాయి)

పర్యావరణ పరిరక్షణ కోసం క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్న వారికి అభినందనలు తెలియజేశారు. ప్రపంచ దేశాలన్నీ స్వప్రయోజనాలు పక్కనపెట్టి పర్యావరణ పరిరక్షణ కోసం కలపాలని సూచించారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడమే ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవ నినాదమని గుర్తుచేశారు. ప్లాస్టిక్ కాలుష్య నివారణ కోసం తమ ప్రభుత్వం గత ఐదేళ్లుగా నిర్విరామంగా కృషి చేస్తోందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజల్లో పర్యావరణ స్పృహ క్రమంగా పెరుగుతోందని, లక్షలాది మంది నిత్య జీవితంలో 'రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్' విధానం పాటిస్తున్నారని చెప్పారు.

సిందూర్ మొక్క నాటిన ప్రధాని

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ఢిల్లీలో లోక్ కల్యాణ్ మార్గ్‌లోని తన అధికారిక నివాసంలో సిందూర్ మొక్క నాటారు. బంగ్లాదేశ్‌కు విముక్తి కల్పించడానికి 1971లో పాకిస్తాన్‌పై జరిగిన యుద్ధంలో అపూర్వమైన ధైర్యసాహసాలు ప్రదర్శించిన మహిళలు ఆయనకు ఈ మొక్క బహూకరించారు. ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు గుర్తుగా మోదీ సిందూర్ మొక్కను స్వహస్తాలతో నాటారు.

సిందూర్ మొక్క మన దేశ మహిళల శక్తి, శౌర్యం, స్ఫూర్తికి బలమైన ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంటూ 'ఎక్స్'లో పోస్టు చేశారు. సిందూర్ మొక్క నాటే గొప్ప అవకాశం లభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇటీవల గుజరాత్‌లోని కచ్‌లో పర్యటించినప్పుడు మహిళలు తనకు ఈ మొక్కను బహూకరించారని, 1971లో పాకిస్తాన్‌పై భారత్ సాగించిన యుద్ధంలో వారంతా అసాధారణ పరాక్రమం, దేశభక్తిని ప్రదర్శించారని ప్రశంసించారు. సిందూర్ మొక్క నాటిన వీడియోలు, ఫొటోలను మోదీ షేర్ చేశారు.

# ఎమ్మెల్యే మాగంటికి తీవ్ర అస్వస్థత



హైదరాబాద్: (తెలంగాణ ముచ్చట్లు)

బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గురువారం సాయంత్రం 4.30 గంటల సమయంలో ఇంటిలో స్పృహ తప్పి పడిపోవడంతో కుటుంబసభ్యులు ఆయనను వెంటనే హైదరాబాద్ ఏఐజీ దవాఖానకు తరలించారు. కార్డియాక్ అరెస్ట్‌కు గురైనట్టు గుర్తించి సీపీఆర్ చేయడంతో ఆయన కొద్దిగా కోలుకున్నట్టు ఏఐజీ వైద్యులు తెలిపారు. అనంతరం గుండె నిపుణుల ప్రత్యేక పర్యవేక్షణలో వెంటిలేటర్‌పై ఆయనకు చికిత్స అందిస్తున్నట్టు తెలిపారు.

ప్రస్తుతం ఎమ్మెల్యే గోపీనాథ్ పరిస్థితి కొంత విషమంగానే ఉన్నదని, 48 గంటలు గడిచే వరకు ఏ విషయం చెప్పలేమని తెలిపారు. గత కొంతకాలంగా కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న ఎమ్మెల్యే గోపీనాథ్ ఏఐజీలోనే డయాలసిస్ చేయించుకుంటున్నట్టు వైద్యులు తెలిపారు. మాగంటి అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి హరీశ్‌రావు, ఇతర బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున దవాఖాన వద్దకు చేరుకున్నారు. హరీశ్, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలు చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే గోపీనాథ్‌ను పరామర్శించారు.

## కేసీఆర్ హయాంలో హరిత విప్లవం

(మొదటి పేజీ తరువాయి)



హెచ్‌సీయూలోని చెట్లను నరికివేసి పర్యావరణానికి హాని కలిగించిందని, రేవంత్ సర్కారు అనాలోచిత చర్యలకు ఎన్నో చెట్లు నేలకూలాయని ఆందోళన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతూనే, పాలనపై అంతులేని నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని దుయ్యబట్టారు. సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించి అటవీ ప్రాంతాన్ని పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 'పర్యావరణ పరిరక్షణ ఓ నినాదం కాదు.. అది మనందరి బాధ్యత.. తెలంగాణ ప్రజల కోసం పోరాటం కొనసాగిస్తాం' అని స్పష్టంచేశారు. ప్రజలందరూ హరితయజ్ఞంలో భాగస్వాములు కావాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం... భవిష్యత్ ప్రపంచాన్ని కాపాడుదాం




(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పీసీబీ మెంబర్ సెక్రటరీ రవి గూగులోత్, పిసిబీ బోర్డు మెంబర్లు సత్యనారాయణ రెడ్డి, విజయ లక్ష్మీ, జయదేవ్, పిసిబి ఉద్యోగులు, సిబ్బంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాగా, ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ ఉద్దేశించి విద్యార్థులు పలు అవగాహన సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. ఈ సంవత్సరం "ప్లాస్టిక్ కాలుష్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా అంతం చేయడం," అనే థీమ్ తో ఈ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నమని గుర్తు చేశారు. ఈ రోజు మన రాష్ట్రం, దేశమే కాకుండా యావత్ ప్రపంచమంతా ప్లాస్టిక్ సమస్యను పెద్ద ఎత్తున ఎదుర్కొంటున్నదన్నారు. అందుచేత, ప్లాస్టిక్ కాలుష్యం నిర్మూలన వైపు మనమంతా దృష్టిసారించాల్సిన అవసరం ఉన్నదన్నారు. ప్లాస్టిక్ అనేది సులభంగా కుళ్ళిపోయే పదార్థం కాదని మన అందరికీ తెలిసిందే అని... అది వందల, వేల సంవత్సరాల పాటు మన మట్టి, నదులు, సముద్రాలలో ఉండిపోతూ తీవ్ర నష్టం చేస్తున్నదనీ ఆందోళన వ్యక్తం చేశారు. భూమి మీద ఉన్న వనరుల్లోకి విష పదార్థాలను విడుదల చేస్తూ సమస్త జీవరాశులకు పెనుముప్పుగా మారుతోందని వాపోయారు. 1960, 1970ల నుంచి సముద్రాలలో ప్లాస్టిక్ పెద్ద ఎత్తున పేరుకుపోతున్నట్లు శాస్త్రీయ అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. నీటిలో జీవ వైవిధ్యానికి, ఆహార భద్రతకు ఈ ప్లాస్టిక్ ప్రమాదంగా మారుతున్నదన్నారు. భారతదేశం ప్రతి సంవత్సరం సుమారు 12.65 కోట్ల కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను ఉత్పత్తి చేస్తోందని నిపుణులు చెబుతున్నారన్నారు. ప్రతి నిమిషం ప్రపంచవ్యాప్తంగా సుమారు 20 లక్షల సింగిల్‌యూస్ ప్లాస్టిక్ సంచులు పంపిణీ అవుతున్నాయని నివేదికలు వెల్లడిస్తున్నాయన్నారు. నిమిషానికి 10 లక్షల ప్లాస్టిక్ బాటిళ్లు కొనుగోలు అవుతున్నాయని, 2026 నాటికి ఈ సంఖ్య 50 కోట్లకు పైగా ఉంటుందని మన పర్యావరణ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారన్నారు. ప్రతి సంవత్సరం 80 లక్షల నుంచి 120 లక్షల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ సముద్రాల్లోకి చేరుతోందని... ఇది ప్రపంచ తీర ప్రాంతాలను అనేక వ్యర్థాలతో కప్పేసేంత ప్రమాదం ఉందన్నారు. 91%

**ప్లాస్టిక్ వ్యర్థాలు రీసైకిల్ కావడం లేదని...**

1950ల నుంచి ఇప్పటివరకు 830 కోట్ల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అయిందన్నారు. అందులో సుమారు 500 కోట్ల టన్నులు పర్యావరణ కాలుష్యంగా మారాయన్నారు. ఇదే ధోరణి కొనసాగితే, 2050 నాటికి ఈ సంఖ్య 1200 కోట్ల టన్నులకు చేరవచ్చన్నారు. అయితే, గణాంకాలు మనల్ని హెచ్చరిస్తున్నది ఏమిటంటే%ా% ప్లాస్టిక్ నిర్మూలనకి వెంటనే, కఠిన చర్యలు తీసుకోవాలని నొక్కి చెబుతున్నదన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వనమహోత్సవం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతున్నదని గుర్తు చేశారు. గత ఏడాది 20.2 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకుంటే%ా%. 19.04 కోట్ల మొక్కలను నాటినమని... అంటే 95 శాతం టార్గెట్ రీచ్ అవడం చాలా గొప్ప విషయం అని చెప్పుకొచ్చారు. ఇందుకు ఫారెస్టు డిపార్టుమెంట్ ఉన్నతాధికారులు, సిబ్బందిని తాను ప్రత్యేకంగా అభినందిస్తునట్టు చెప్పారు. ఈ సంవత్సరం కూడా వనమహోత్సవంను భారీ స్థాయిలో చేపట్టాలని నిర్ణయించామని తెలిపారు. పర్యావరణ మెరుగు పరిచేందుకు తమ ప్రభుత్వం, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఎకో టూరిజం, పార్కుల్లో కీలక మార్పులు చేపడుతున్నమని వివరించారు. సహజ వనరులు మన సమిష్టి వారసత్వమని... వీటిని జాగ్రత్తగా, న్యాయంగా వినియోగించి భావితరాలకు అందించడం మన బాధ్యత అని మంత్రి సురేఖ నొక్కి చెప్పారు. పాలసీ రూపకర్తలుగా, నిర్వాహకులుగా, పౌరులుగా మనం రాజ్యాంగబద్ధంగా ప్లాస్టిక్ నిర్మూలించేందుకు పని చేయాలని అన్నారు. సింగిల్‌యూస్ ప్లాస్టిక్‌లను తొలగించి, పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించాలన్నారు. బాధ్యతాయుతమైన రీసైక్లింగ్, పునర్వినియోగం కోసం మౌలిక సదుపాయాలను నిర్మించాలని అన్నారు. అందుకోసం తమ ప్రజా ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నదన్నారు. ముఖ్యంగా, ప్రతి పౌరుడికి పర్యావరణ పరిరక్షణ బాధ్యతను గుర్తు చేయాల్సిన అనివార్యత ఉందన్నారు. తద్వారా భావి తరాల కోసం మనం పర్యావరణాన్నీ కాపాడగలుగుతామన్నారు.

1972లో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ప్రారంభమైన ప్రపంచ పర్యావరణ దినోత్సవం, 150కి పైగా దేశాలను ఒకే వేదిక కిందకి తీసుకువచ్చి, పర్యావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు కృషి చేస్తున్నదన్నారు. ఈ సంవత్సరం, ప్లాస్టిక్ కాలుష్యం అనే కీలక సమస్యపై దృష్టి సారించిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్లాస్టిక్ రహిత పర్యావరణాన్ని సృష్టించేందుకు కట్టుబడి ఉందన్నారు. వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే సందర్భంగా... ఈ రోజు కొన్ని మంచి నిర్ణయాలతో ప్లాస్టిక్ నివారణలో ముందంజలో ఉంటామని మరోసారి ప్రతిజ్ఞ చేస్తున్నామని మంత్రి సురేఖ చెప్పారు. కాగా, 2018లో, భారతదేశం 2022 నాటికి సింగిల్‌యూస్ ప్లాస్టిక్‌లను తొలగించాలని ప్రతిజ్ఞ చేసిందనీ మంత్రి వెల్లడిరచారు. ఈ చర్యే దేశవ్యాప్తంగా ప్లాస్టిక్ సంచులు, కట్లరీలపై నిషేధానికి ప్రేరణగా నిలిచిందన్నారు. తెలంగాణ ఈ నిర్ణయం, విధానాన్ని మరింత ఉత్సాహంతో కొనసాగిస్తోందన్నారు. ఈ సంవత్సరం ఆగస్టు 2025లో జెనీవాలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడానికి యావత్ ప్రపంచమంతా కీలక చర్చలు జరపనున్నదన్నారు. తెలంగాణ ఈ లక్ష్యాలకు సంఘీభావంగా ఉంటుందని వెల్లడిరచారు. 2025 ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి ఆతిథ్యం ఇస్తున్న రిపబ్లిక్ ఆఫ్ కొరియా, ప్లాస్టికును మరింత వేగంగా నిలువరించేందుకు వ్యూహాలు రచించనున్నదన్నారు. అయితే, మనం 5%R% లనురిఫ్యూజ్ (తిరస్కరించాలి ), రిడ్యూస్ (తగ్గించాలి), రీయూస్ (పునర్వినియోగించాలి, రీసైకిల్ (పునఃచక్రీకరణ), రీథింక్ (పునరాలోచన)ుపాటించాలన్నారు. తెలంగాణలో ప్లాస్టిక్ రహిత ప్యాకేజింగ్‌ను వినియోగిస్తున్న చేస్తున్న స్టార్టప్‌లు, పరిశ్రమలను తమ ప్రజా ప్రభుత్వం సమర్థిస్తున్నదన్నారు. మొక్కల ఆధారిత ప్లాస్టిక్‌లు, పునర్వినియోగ కంటైనర్‌లు ఇందులో భాగంగా ఉన్నాయన్నారు. పాఠశాలలు, యువత, పర్యావరణ ప్రేమికులు, సామాజిక కార్యకర్తలను ప్లాస్టిక్ వ్యతిరేక ప్రచారాలలో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడిన తరాన్ని తయారు చేస్తున్నామన్నారు. తెలంగాణలోని వ్యాపార సంస్థలు తమ ఉత్పత్తుల నుంచి వచ్చే వ్యర్థాలను నిర్వహించే విస్తరిత ఉత్పాదక బాధ్యతను స్వీకరించాలని... ఆ మేరకు బాధ్యత తీసుకోవాలన్నారు. తెలంగాణ ప్రతి పౌరుడినీ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలనీ, రీసైక్లింగ్‌కు సహకరించాలని ఆ శాఖ మంత్రిగా కోరుతున్నట్టు సురేఖ చెప్పారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి చేసే ఈ అవగాహన ప్రచారం, "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం,"ను ప్రారంభిస్తున్నందుకు తనకు గర్వంగా ఉందన్నారు. ఈ ప్రచారం మన రాష్ట్రంలో అవగాహన కల్పించి, చర్యలకు స్ఫూర్తినిస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణలో యువతతో పాటు సమాజానికి కూడా ప్రత్యేక బాధ్యత ఉందన్నారు. మన దేశ యువత మనకి కేవలం వారసులు మాత్రమే కాదనీ, పర్యావరణ పరిరక్షణ వైపు మనల్ని నడిపించే శక్తులన్నారు. మన రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ క్రుషి చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అనివార్యత ఉందన్నారు. ఈ సందర్భంగా, ప్రభుత్వ విభాగాలు, ప్రైవేట్ సంస్థలు, సామాజిక సంస్థలు అందరూ కలిసి ఆదర్శవంతంగా పర్యావరణ పరిరక్షణ కోసం నడుం బిగించాలని మంత్రి సురేఖ కోరారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక







# అర్హులైన అభ్యర్థులకు మంజూరు పత్రాలు అందజేత

**నిలువ నీడలేని పేదలకై ఇందిరమ్మ ఇళ్ళపథకం.**
**-మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు.**
మెదక్ బ్యూరో తెలంగాణ ముచ్చట్లు.

నిరుపేదలకు అండగా నిలబడి, వారికి నిలువ నీడ ఇవ్వాలన్న ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, హౌసింగ్ పీడీ మాణిక్యం, డిపిఓ యాదయ్య, మండలాల ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రెటరీ, ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులతో కలిసి మెదక్ ఎమెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులందరికి నిలువ నీడను కల్పించాలనే గొప్ప ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టిందన్నారు. దశలవారీగా లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతాయన్నారు. ఈ పథకంలో భాగంగా నిరుపేదలైన అర్హులకే ఇళ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు అనుగుణంగా ప్రతి మండలంలోని ఒక గ్రామం చొప్పున గత జనవరి 26న ఈ పథకాన్ని ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిందని తెలిపారు. మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, శాసనసభ్యులుగా గెలిచి 14 నెలల్లోనే నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించామన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో విద్యా, వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ క్షేత్రస్థాయిలో సదుపాయాలు కల్పిస్తూ ప్రజలలో మమేకమై పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేదల సొంతింటి కల ఆశయాన్ని సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకొచ్చిందని, ఇంటి స్థలం ఉన్న వారు ఇల్లు నిర్మించుకునేందుకు ఇంటి నిర్మాణ సామాగ్రిని ఒకేసారి కొనుగోలు చేస్తే ఖర్చు తగ్గించుకోవచ్చని, మేస్త్రీలను కూడా స్థానికంగా ఆయా గ్రామంలో ఉన్నవారినే ఎంపిక చేసుకుంటే ఖర్చు తగ్గించుకోవచ్చని తెలియజేశారు. అదేవిధంగా ఇంటి నిర్మానాణికి కావలసిన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నందున ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు ప్రోసిడింగ్ పత్రం పొందినవారు వెంటనే పంచాయతీ సెక్రెటరీ సంప్రదించి మార్కింగ్ ముగ్గు పోసుకొని బేస్మెంట్ ప్రారంభించాలని, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయితే లక్ష రూపాయలు, రూఫ్ లెవల్ స్థాయి దాటిన తర్వాత లక్ష రూపాయలు, స్లాబ్ పూర్తయ్యాక రూ. 2 లక్షలు, మొత్తం పనులు పూర్తయ్యాక మిగిలిన లక్ష రూపాయలతో కలిపి మొత్తం రూ. 5 లక్షలను ప్రభుత్వం లబ్ధిదారులకు చెల్లిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మండలాల ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరాటే విజేతలను అభినందించిన ఎంపీ కడియం కావ్య

హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:



ఉత్తరాఖండ్ రాష్ట్రం హరిద్వార్‌లో ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన హనుమకొండ జిల్లా బిఎంఆర్ కరాటే అకాడమీ విద్యార్థులను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అభినందించారు. కుమితే, కటాస్ విభాగాల్లో విజయం సాధించిన ఆరుగురు విద్యార్థులను ఎంపీ సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ, విద్యార్థులకు కరాటే వంటి ఆత్మరక్షణ విద్యలు అవసరమని, చదువుతోపాటు ప్రాథమిక రక్షణ నైపుణ్యాలు కూడా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. బాలికలు ఆపద సమయంలో తమను తాము రక్షించుకునే సామర్థ్యం పొందేందుకు కరాటే ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతిభావంతుల ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.
కరాటే శిక్షణ అందిస్తున్న మాస్టర్లను ఎంపీ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ కరాటే రిఫరీ సంతోష్, కోచ్‌లు గణేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.







# ప్రతి పుట్టినరోజున ఒక మొక్క నాటుతూ ఆదర్శంగా నిలుస్తున్న జశ్విత

**పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగించిన యువతి**
హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:

ఈ రోజుల్లో పుట్టినరోజు అనగానే కేకులు, పార్టీలు, వేడుకలు గుర్తుకు వస్తున్న వేళ... హనుమకొండకు చెందిన బిటెక్ చదువుతున్న విద్యార్థిని జశ్విత తన పుట్టినరోజును పర్యావరణ పరిరక్షణకు అంకితం చేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోంది. సాధారణంగా జరిగే సంబరాలకు భిన్నంగా, జశ్విత ప్రతి ఏడాది తన పుట్టినరోజున ఒక మొక్కను నాటుతోంది. ఈ చిన్న చర్య వెనుక గొప్ప ఆలోచన దాగి ఉంది – ప్రకృతి పట్ల బాధ్యతా భావం, సమాజానికి మంచి చేయాలనే సంకల్పం.
తండ్రి అనగాని రవీందర్ హన్మకొండ జిల్లాలోని ఓ గ్రామ పంచాయతీలో కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన విధుల్లోగా భాగంగా పలు కార్యక్రమాల్లో (హరితహారం) మొక్కల పట్ల చూపిన శ్రద్ధ జశ్వితకు స్ఫూర్తిగా నిలిచింది. తండ్రి మార్గాన్ని అనుసరిస్తూ, తాను కూడా మొక్కలు నాటడం ద్వారా ప్రకృతి రక్షణలో తన వంతు పాత్ర పోషించాలనే సంకల్పంతో ముందడుగు వేసింది.
"పుట్టినరోజున కేక్ కోయడం కంటే ఒక మొక్క నాటితే కలిగే సంతృప్తి మాటల్లో చెప్పలేనిది. ఒక్కొక్కరు తమ పుట్టినరోజున ఒక్కొక్క మొక్క నాటినా అది భూమికి గ్రీన్ గిఫ్ట్ అవుతుంది. మన తర్వాతి తరాలకు శుభ్రమైన వాతావరణం అందించడంలో ఇది చిన్నపాటి సహాయమే అయినా, దీని ప్రభావం ఎక్కువ," అని జశ్విత చెప్పింది.
జశ్విత తీసుకున్న ఈ వినూత్న ఆచరణ, ఆమె స్నేహితులకు, తరగతి మిత్రులకు స్ఫూర్తిగా మారింది. ఆమెను అనుసరించి పలువురు యువత మొక్కలు నాటేందుకు ముందుకు వస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ అనేది ఒక ప్రభుత్వానిదే బాధ్యత కాదని, ప్రతి పౌరుడూ ఇందులో భాగస్వామిగా మారాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు.
ఇలా ఒక చిన్న వయస్సులోనే పెద్ద ఆలోచనలతో ముందుకు సాగుతున్న జశ్విత చర్యలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. ప్రకృతిని ప్రేమించడమంటే మాటలు కాదు, ఆచరణలో చూపించాలి అనే సందేశాన్ని ఈ యువతి తన కార్యక్రమం ద్వారా ప్రదర్శిస్తోంది. పర్యావరణ దినోత్సవం రోజే తన పుట్టినరోజు కావడం,అదే రోజు మొక్కను నాటడం ద్వారా ఆమె తన జీవన విధానాన్ని ప్రకృతికి అంకితమిచ్చినట్లు వెల్లడిస్తోంది.





# గాంధీ భవన్‌లో జరిగిన వరంగల్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో ఎంపీ కడియం కావ్య

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:



రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమైన గాంధీ భవన్‌లో వరంగల్ పార్లమెంట్ పరిధి కార్యకలాపాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఏఐసీసీ తెలంగాణ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలు, ప్రజల సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆమె అభిప్రాయాలు వ్యక్తం చేశారు. స్థానిక స్థాయిలో పార్టీ పటిష్టత కోసం కృషి కొనసాగిస్తానని తెలిపారు.
ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం. నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక చర్చలు జరిగాయి.

# నేడు జాబ్ మేళా నిర్వహణ..

**జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**
ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు నేడు (జూన్ 6న) శుక్రవారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.
ఎసాఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లో బ్రాంచ్ మేనేజర్, కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్, అసిస్టెంట్ కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్, కస్టమర్ సర్వీస్ మేనేజర్ సంబంధిత ఖాళీల ఉద్యోగాలకు 18 నుండి 35 సంవత్సరాల వయస్సు, ఇంటర్, డిగ్రీ అర్హత గల పురుష అభ్యర్థులు అర్హులని, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మం, సూర్యాపేట జిల్లాల యందు ఉన్నాయని, ఎంపికైన వారికి వేతనం 15 వేల నుండి 35 వేల వరకు ఉంటుందని తెలిపారు.
మొత్తం 54 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# పర్యావరణ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**మొక్కలు నాటడం పెంచడం చర్యల్లో భాగం కావాలి.**
**నర్సాపూర్ కోర్టు న్యాయమూర్తి ఎం. హేమలత.**
**మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం.**
**కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన న్యాయమూర్తి ఎం.హేమలత,**
మెదక్ బ్యూరో: నర్సాపూర్ జున్ 05:

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి న్యాయమూర్తి ఎం.హేమలత, జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ వారు ముఖ్యఅతిథిగా విచ్చేసి నర్సాపూర్ కోర్ట్ ఆవరణలో మొక్కలు నాటారు.
అనంతరం న్యాయమూర్తి హేమలత మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ చిన్నతనం నుండే పుట్టినరోజు కార్యక్రమాలకు శుభ కార్యక్రమాలకు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుతూ పచ్చటి ప్రకృతిని ఏర్పాటు చేసుకుని చెట్ల నుండి వచ్చే ఆక్సిజన్ ప్రాణవాయువుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగించాలన్నారు. ప్రతి ఒక్కరూ విద్యార్థిని విద్యార్థులు యువతి యువకులు యువజన సంఘాల నాయకులు మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంపొందించుకుంటూ పచ్చటి చెట్లను పరిరక్షించుకోవాలని అన్నారు, నర్సాపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ మొక్కలు నాటి యావత్ మానవాళికి ఆక్సిజన్ ప్రసాదించుటకు ఆరోగ్యవంతమైన జీవితం కొనసాగించుటకు అధిక సంఖ్యలో యువతీ యువకులు మొక్కలు నాటాలన్నారు, పచ్చటి అడవుల పరిరక్షణలో ప్రజలందరూ కంకణ బద్ధులై ఆరోగ్యంవంతమైన జీవితాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి ఎం. హేమలత, అసపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్ తో పాటు నర్సాపూర్ ఏ.ఎస్.ఐ. మీ అబ్బో హైమత్, సీనియర్ న్యాయవాది ఎండి ఇక్బాల్ అలీ జాఫర్, లీగల్ సర్వీస్ న్యాయవాది సి.హెచ్. స్వరూప రాణి, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్ మధు శ్రీ శర్మ, జాట్రోత్ రవి నాయక్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గోపాల్ రెడ్డి, ఏ. వెంకటేష్, కోర్టు సిబ్బంది, లీగల్ సర్వీస్ సిబ్బంది, ఎక్సైజ్ కానిస్టేబుల్ చామంతి అనిల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ అభివృద్ధి ప్రభుత్వ ప్రాధాన్యత

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు.**
హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు.

హసన్ పర్తి మండలం సీతానాగారం,మడిపల్లి గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి గ్రామ అభివృద్ధికి, గ్రామస్తులు, అధికారులకు, ప్రభుత్వానికి సహకరించాలని అన్నారు.మడిపల్లి నుంచి రాపాక పల్లె వరకు 2 కోట్ల రూపాయల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు,సీతానాగారంలో 1కోటి రూపాయలతో బిటీ రోడ్డు పనులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు శంకుస్థాపన చేశారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ
కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతుల ప్రభుత్వమని నిరూపిస్తూ వర్ధన్నపేట నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా నేడు హసన్ పర్తి మండల పరిధిలోని మడిపల్లి గ్రామ ప్రజల సౌకర్యార్థం దశాబ్దాలుగా చిరకాల కల రోడు సహకారం చేసూ సిఆర్ఆర్ నిధులతో సుమారు రెండు కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డునిర్మించబోతున్నామని అన్నారు.
గ్రామీణ అభివృద్ధి ప్రభుత్వ ప్రాధాన్యత, ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని నాణ్యతతో కూడుకన్న అభివృద్ధి పనులు చేయాలని ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం సీసీ రోడ్లు,డ్రైన్లు పూర్తయిన తర్వాత ప్రజలకు మంచి వాతావరణం, రవాణా సౌలభ్యం, శుభ్రత అందుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఏఎంసీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మాచర్ల మహేందర్, మాజీ సర్పంచ్ చిర్ర సుమలత విజయ్, సుధాకర్ రెడ్డి, రాజు, శ్రీరామ్ తదితరులు పాలొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక






# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:

మన చుట్టూ ఉండే పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం రోజు పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆటవీశాఖ ఆధ్వర్యంలో ఎకో పార్క్ దగ్గర ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని వనపర్తి అదనపు కలెక్టర్ యాదయ్య గారితో కలిసి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం వనపర్తి పట్టణంలోని ఏకో పార్క్ పరిసర ప్రాంతాలను శ్రమదానం శుభ్రం చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అధునాతన విజ్ఞానం విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో మనిషి తన ముగడకు కావలసిన చాలా వాటిని యంత్రాల సహాయం ద్వారా అందిపుచ్చుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో కర్మాగారాలు ఫ్యాక్టరీలు వాహనాల వల్ల కొంత కాలుష్యం ఏర్పడటం సహజం.కానీ వాటిని అధిగమించే ప్రత్యామ్నాయ మార్గాలు ఎన్నో ఉన్నాయి. అందులో ప్రధానంగా మొక్కలు నాటడం పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవడం శాస్త్రవేత్తల సూచనలు పాటించడం మన కనీస బాధ్యత గుర్తుంచుకోవాలని వివరించారు. వని అంటే నీరు అని నీరు సమృద్ధిగా ఉండటం వల్ల వనపర్తికి ఆ పేరు వచ్చి ఉంటుందని తెలిపారు.జిల్లా అదనపు కలెక్టర్ యాదయ్య మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి ఇంటి పరిసర ప్రాంతాలలో కనీసం మూడు మొక్కలనైనా నాటి పెంచి పెద్ద చేయాలని సూచించారు.ప్రభుత్వ సేవకులపై ఎల్లప్పుడూ ఆధార పడకుండా తమ వీధులను తాము శుభ్ర పరుచుకునే శ్రమదానం నెలలో ఒక్కసారైనా చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా అటవీ శాఖ అధికారి నిఖిల్ రెడ్డి గారు మాట్లాడుతూ.. మన జిల్లా సస్యశ్యామలంగా ఉండాలంటే ప్రధానంగా నీటి వనరులకోసం భూగర్భ జలాలను పెంచుకోవాలని అన్నారు.అందుకు చెట్లను పెంచడమే అసలైన మార్గమని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడుగుంటలు ఉండాలని అన్నారు.అనంతరం అధికారులు,ఉద్యోగులు సామాజిక కార్యకర్తలు మున్నగువారు పర్యావరణ అవగాహన ర్యాలీ ఏకో పార్క్ నుండి మర్రికుంట వరకు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో వనపర్తి అదనపు కలెక్టర్, యాదయ్య,వనపర్తి డిఎస్పి,వెంకటేశ్వరరావు ,మున్సిపల్ కమిషనర్,వెంకటేశ్వర్లు,అటవీ శాఖ ఫారెస్ట్ రేంజ్ అధికారి,నిఖిల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్,వనపర్తి సీఐ, కృష్ణయ్య రిజర్వ్ ఇన్స్పెక్టర్లు,శ్రీనివాస్,అప్పలనాయుడు, నిస్వార్థ ఆర్గనైజేషన్ సభ్యులు, స్నేక్ సొసైటీ సభ్యులు, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, పోలీస్ అధికారులు,సిబ్బంది,మున్సిపల్ అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డి వి శ్రీనివాసరావు

## జిల్లా ఎస్పీకి పోలీసు జిల్లా అదనపు ఎస్పి మహేందర్ రెడ్డి స్వాగతం పలికారు.

మెదక్ బ్యూరో తెలంగాణ ముచ్చట్లు.

జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డి.వి. శ్రీనివాస్ రావు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ గా శ్రీనివాసరావు పనిచేస్తూ బదిలీలో భాగంగా బదిలీ పై మెదక్ జిల్లా కు వచ్చారు. ఇక్కడ ఉన్న ఎస్పీ ఉదయ్ కూమర్ రెడ్డి మే 31న పదవి విరమణ పొందిన విషయం తెలిసిందే,

నూతన ఎస్పీ గారికి జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ గారి ఆధ్వర్యంలో మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, తూప్రాన్ డియస్పి. నరేందర్ గౌడ్, సైబర్ క్రైమ్ డియస్పి. సుభాష్ చంద్ర బోస్ ఎఆర్ డియస్పి. రంగా నాయక్, జిల్లాకు చెందిన సీఐలు ,ఎసై లు పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.





# ఇందిరమ్మ ఇండ్ల అవకతవకలపై స్పందించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య

- కొత్తపల్లి గ్రామ బాధితులకు అండగా ఉంటాం
- ఫస్ట్ లిస్ట్ నుండి తొలగించిన 5గురుకి తక్షణమే ఇండ్లు మంజూరు చేయాలి
- ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య డిమాండ్

స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో చోటుచేసుకున్న అవకతవకలపై బీఆర్ఎస్ నాయకుడు,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య స్పందించారు .ఈ సందర్భంగా మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామస్థులతో సమావేశమై బాధితుల నుంచి సమాచారం అందుకున్న ఆయన, ఈ వ్యవహారంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ, "కొత్తపల్లి గ్రామంలో మొదట పంచాయతీ కార్యదర్శి సమక్షంలో ప్రకటించిన లబ్ధిదారుల జాబితాను కేవలం 24 గంటల్లో కడియం శ్రీహరి అనుచరులు ఆయన ఇంట్లో కూర్చొని మార్చినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికే ఇల్లు ఉన్నవారి పేర్లను తొలగించి, కొత్త ఇల్లు కోసం సిద్ధమై ఉన్న వారిని జాబితా నుంచి తప్పించారని," ఆరోపించారు.

ప్రొసీడింగ్ కాపీలు ఇవ్వడానికి ముందు జాబితా మార్చడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "న్యాయం కోసం కడియం శ్రీహరి వద్దకు వెళ్లిన మహిళలతో ఆయన దురుసుగా, అహంకారంగా ప్రవర్తించడం బాధాకరం. మొన్న రాష్ట్ర అవతరణ వేడుకలో కాళ్లు పట్టుకున్నా కనికరించకుండా వారిని పోలీసులు తోసిపారేసిన దృశ్యం మర్చలేం," అని పేర్కొన్నారు.

మొదట ప్రకటించిన జాబితాలోని ఐదుగురికి తిరిగి ఇళ్లు మంజూరు చేయాలని, గ్రామంలో తిరిగి సర్వే జరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే నియోజకవర్గ కేంద్రంలో ధర్నా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు హెచ్చరించారు.

ఈ అవకతవకలు కేవలం కొత్తపల్లికే పరిమితం కాకుండా నియోజకవర్గం మొత్తం ఉన్నాయని, అధికారులు తయారు చేసిన జాబితాలను పక్కన పెట్టి కేవలం కొందరి సూచనల మేరకు మాత్రమే ఇళ్లు మంజూరు చేస్తున్నారని విమర్శించారు. అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి, నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామస్థులు, నియోజకవర్గ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ

# ఎంపీ డా.మల్లురవి పై చేసిన ఆరోపణలు ఖండిస్తున్నాం

## రవి నాయక్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు

వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:




కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ చైర్మన్ గా ఆదివారం పదవి బాధ్యతలు స్వీకరించిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్. మల్లురవి ని స్వాగతిస్తున్నామని ఘనపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు & దిశా జిల్లా కమిటీ మెంబర్ మూడవత్ రవినాయక్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎం.రవి నాయక్ మాట్లాడుతూ..గద్వాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలో పాల్గొన్న డాక్టర్.ఎంపీ మల్లు రవి, అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే విజయుడు నీ వెంటబెట్టుకుని సరితమ్మ ఇంటికి వెళ్లి, శాలువ కప్పడం క్రమశిక్షణ ఉల్లంఘన కిందికి ఎలా వస్తుందని ధ్వజమెత్తారు. ఆదివారం పదవి బాధ్యతలు స్వీకరించిన, సోమవారం క్రమశిక్షణ తప్పారని గద్వాల జిల్లా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేసిన పనికి స్పందిస్తూ...బిఆర్ఎస్ పార్టీకి చెందినటువంటి ఎమ్మెల్యేను వెంటబెట్టుకొని తిరగటం ఏమిటని ప్రశ్నించిన వారికి సూటిగా సమాధానం చెబుతూ... సర్వసాధారణంగా గద్వాల్ నియోజకవర్గంలో క్రమశిక్షణ కమీటీ చైర్మన్ హోదాలో, స్థానిక ఎమ్మెల్యే తో కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడంతో, అక్కడ కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి నాయకులు జీర్ణించుకోలేక అధిష్టానం ఫిర్యాదు చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎం.రవి నాయక్ పేర్కొన్నారు. ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఓటమికి బిఆర్ఎస్ నాయకులు చేసిన కుట్రలకు,జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కుంగిపోయారని,కాంగ్రెస్ పార్టీ ఓటమికి కారణమైన నాయకులతో కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న క్రమశిక్షణ కమీటీ చైర్మన్ ను,తప్పుపట్టడం సరైన పద్ధతి కాదని రవి నాయక్ తీవ్రంగా ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన అభివృద్ధి పనులకు ఎంపి కొంత శాతం కమీషన్ తీసుకొని బిల్లులు చేయించారని ఆరోపించడం సరికాదని, ఆరోపణలు చేయడము కాదు, సాక్షాలు ఉంటే దమ్ముంటే బయట పెట్టండి. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు ఎంపీ తన వంతు కృషి చేస్తూ ప్రతి అసెంబ్లీలో స్థానంలో కలుపుకొని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న విషయాన్ని వారు జీర్ణించుకోలేక కుటీర నాటకాలను అక్కడక్కడ ఇలా ప్రదర్శించడం ఈ మధ్య కాలంలో సర్వసాధారణంగా అందరూ చేసినట్లు మనం చేస్తే కూడ ఏం కాదులే అనే భవనంతో ప్రవర్తించటం మంచిది కాదని రవి నాయక్ హితవు పలికారు. రాష్ట్ర రాజకీయాల్లో డాక్టర్.మల్లురవి మచ్చలేని నాయకుడని, ఆయనపై ఆరోపణలు సరికాదని,ఆయన వ్యక్తిత్వం గురించి పూర్తిగా తెలుసుకున్న తర్వాతనే ఆరోపణలు చేయాలని ధూయబట్టారు. ఒకరిపై ఆరోపణలు చేసేటప్పుడు, తగిన ఆధారాలు కలిగి ఉండాలని,కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని దీనికి నిదర్శనం రాజీవ్ యువశక్తి పథకం అని అన్నారు. ప్రతి గ్రామం లో, ప్రతి మండల పరిధిలో, జిల్లా స్థాయిలో,ఇలాగే అభివృద్ధి పనులు జరగాలంటే వచ్చే లోకల్ బాడీ ఎలక్షన్ లో,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక సంఖ్యలో ఓటు వేసి గెలిపించాలని ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య యాదవ్, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అఫ్జల్ మియాకు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఘన నివాళులు..

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

జర్నలిస్టు జానీపాష తండ్రి అఫ్జల్ మియా ఇటీవల చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విధితమే.. సమాచారం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తనయుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని పాండురంగాపురం నాలుగో డివిజన్లో గల జర్నలిస్టు జానీ పాషా నివాసానికి వెళ్లి అఫ్జల్ మియా చిత్రపటం వద్ద ఘన నివాళులు అర్పించారు.. అఫ్జల్ మియా చికిత్స అంశాలకు చెందిన విషయాలను అడిగి తెలుసుకున్నారు..నివాళులు అర్పించిన వారిలో రెండవ డివిజన్ కార్పొరేటర్ మాలీదు వెంకటేశ్వర్లు, మాజీ సిటీ సెంట్రల్ లైబ్రరీ చైర్మెన్ , ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ అశ్రీఫ్, తదితరులున్నారు.





# ఎంపీడీవో కూతురు పెళ్లికి హాజరైన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని జె జె అర్ ఫంక్షన్ హాలులో గురువారం నిర్వహించిన పెద్దమందడి మండలం ఎంపీడీవో సద్గుణ కుమార్తె వివాహానికి హాజరైన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. తల్లిదండ్రులకు పిల్లల వివాహాలు జరిగిపోతే జీవితంలో సక్సెస్ సాధించామన్న తృప్తి మిగులుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సి.వెంకటయ్య, మనిగిల్ల తిరుపతిరెడ్డి,వివేక్,రవి, వడ్డే శేఖర్, మణిగిల్ల శివ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మామిడి తోటలో భారీ కొండ చిలువ

- చాకచక్యంగా వ్యవహరించి పామును బంధించిన కృష్ణ సాగర్




వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం చిలకటోనిపల్లి గ్రామం సర్వేశ్వర్ రెడ్డి రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ వ్యవసాయ పొలం మామిడి తోటలో 15 అడుగుల భారీ కొండచిలువను చూసిన స్థానిక కూలీలు మహబూబ్ కు సమాచారం ఇచ్చారు. మహబూబ్ వెంటనే మామిడి తోట యజమాని సర్వేశ్వర్ రెడ్డికి విషయాన్ని తెలుపగా సర్వేశ్వర్ రెడ్డి పెద్దమందడి ఎస్ఐ శివకుమార్ కు తెలియజేశారు. కొత్తకోటలో ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తున్న చీర్ల, కృష్ణసాగర్ కు విషయాన్ని తెలియజేస్తే వెంటనే చిలకటోనీపల్లి గ్రామానికి మామిడి తోట దగ్గరకు చేరుకొని 15 అడుగులు 30 కేజీల భారీ కొండచిలువను బంధించడం జరిగింది. కృష్ణ సాగర్ మాట్లాడుతూ... ఇంత భారీ పామును చూడడం ఇదే మొదటిసారి చూసానని తెలిపారు. బంధించిన కొండచిలువను ఫారెస్ట్ అధికారుల సూచన మేరకు తిరిగి అడవి ప్రాంతంలో వదిలివేస్తానని తెలిపారు. ఈ 15 అడుగులు దాదాపు 30 కేజీల బరువు గల ఈ కొండచిలువను అధికారుల సూచన మేరకు వారు సూచించిన ప్రదేశంలో తిరిగి అడవిలోకి వదిలేయడం జరుగుతుందని తెలిపారు.ఎవరికైనా పాములు, వన్య ప్రాణులు కనబడితే వాటికి దూరంగా జరిగి నాకు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు. స్నేక్స్ సొసైటీ సభ్యులు ఏర్పుల గోపాల్ యాదవ్,కావలి భాస్కర్,మహబూబ్,మైనుద్దీన్, భాగ్యలక్ష్మి పెంటన్న పల్లవి వనజ ఫాతిమా పావని కుమారి పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజల ముఖంలో ఆనందం చూసినప్పుడే నిజమైన సంతృప్తి

- అంతకంటే గొప్పది ఏదీ లేదు....
- అత్యంత పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక జరిగింది
- వచ్చే 3ఏళ్లలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు వస్తాయి
- నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది
- పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనం
- అదే బలాన్ని స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా చూపించాలి
- ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా రేపరేపలాడాలి
- ప్రజలతో మమేకం అయితే అవకాశాలు అవే మన ఇంటి తలుపు తడుతాయి





చిల్పూర్,తెలంగాణ ముచ్చట్లు:

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరాలన్నా, ప్రజలకు సేవ చేసే అవకాశం రావాలన్న పార్టీ బలంగా ఉండాలని, పార్టీ బలంగా ఉంటేనే మనం బలంగా... ప్రభుత్వం బలంగా ఉంటుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.

చిల్పూర్ మండల కేంద్రంలోని వరలక్ష్మి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన చిల్పూర్ మండల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం చిల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం స్టేషన్ ఘనపూర్ పట్టణ కంద్రంలోని ఎస్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ మండల మరియు పట్టణ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశాలలో పిసిసి పరిశీలకులు, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఒక రాజకీయ నాయకునిగా నిజమైన సంతృప్తి ఎప్పుడు కలుగుతుంది అంటే నియోజకవర్గ ప్రజల మొఖంలో ఆనందం చూసినప్పుడేనని, అంతకంటే గొప్పది, విలువైనది ఏదీ లేదని వెల్లడించారు. ఈ రోజు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేస్తుండగా లబ్ధిదారుల మొఖంలో ఆ ఆనందం కనిపిస్తుందని అన్నారు. ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా నిజమైన అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. నియోజకవర్గంలో 90శాతం అర్హులైన పేదలే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులుగా ఎంపిక అయ్యారని అన్నారు. వచ్చే 3ఏళ్లలో అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ మంజూరు అవుతుందని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని అందుకు పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని అన్నారు. ఆ బలాన్ని స్థానిక సంస్థల ఎన్నికలలో నిరూపించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడే విధంగా మన పనితీరు ఉండాలని అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికీ పాత కాంగ్రెస్ కమిటీలే కొనసాగుతున్నాయని ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలోనే లబ్ధిదారుల ఎంపిక జరిగిందని గుర్తుచేశారు. రానున్న పథకాలు, పదవులలో కూడా కమిటీలకు పూర్తి స్వేచ్ఛ ఉంటుందని తెలిపారు. మన లక్ష్యం ఒక్కటేనని పార్టీ బలోపేతం కావాలి, ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలని అన్నారు.

పార్టీ పటిష్టానికి సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని, ఇప్పుడు ఆ అవకాశాన్ని ఏఐసిసి మనకు అందించిందని తెలిపారు. పూర్తి స్థాయి కమిటీలు ఏర్పాటు అయిన తర్వాత మండల కేంద్రాలలో పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసి పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజలకు సేవ చేసేవారిని రాజకీయంగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఎన్నిక చేసిన వ్యక్తి పార్టీకి బలం కావాలె కానీ బరువు కాకూడదని అన్నారు. ప్రజలతో మమేకం అయి ప్రజల మన్ననలు పొందితే అవకాశాలు అవే మన ఇంటి తలుపు తడుతాయాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అబూబకర్ భారత నావికాదళం సబ్ లెఫ్టినెంట్ అధికారిగా బాధ్యతల స్వీకరణ

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

ఖమ్మం నగరం స్థానిక శుక్రవార్ పేటకు చెందిన మహ్మద్ అబూబకర్ రెండు రోజుల క్రితం భారత నావికా దళంలో సబ్ లెఫ్టినెంట్ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు . కృషి పట్టుదల తో ఉన్నత శిఖరానికి అదిరోహించిన అబూబకర్. అతడి తండ్రి గౌస్ వృత్తిరీత్యా ప్రైవేట్ ఎలక్ట్రిషన్. అబూబకర్ పదో తరగతి వరకు ఖమ్మం నగరంలోని ఆక్స్ ఫోర్డ్ స్కూల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి , ఇంటర్మీడియట్ విఖారబాదులో గల హైదరాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సెలెన్స్ కాలేజ్ లో చదివి , అనంతరం ఇంజనీరింగ్ హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ముఫకంజా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (ఎంజేసీఈటీ) నుండి 2022 సివిల్ ఇంజనీరింగ్ లో ఉత్తీర్ణత సాధించారు. అటు చదువుతోపాటు క్రీడల్లోనూ అబూబకర్ తనదైన ప్రతిభను చూపించారు. ఆటలన్న పోటీలన్న ముందుండేవాడు .అదే తత్వం అతన్ని లక్ష్యాన్ని చేరుకునేలా చేసింది .

అబూబకర్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డ్ (ఎస్ ఎస్ బి) లో అర్హత సాధించారు. కేరళలోని ఎజిమ లలోని ఇండియన్ నావల్ అకాడమీలో కఠిన మైన శిక్షణ పొందారు. ఈ సంవత్సరం మే 31న పాసింగ్ అవుట్ పెరేడ్ లో పాల్గొన్న ఆయన నావికాదళంలో అధికారిగా చేరారు.అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన కటోర శ్రమ , ఒకవైపు చదువుతో పాటు మరోవైపు క్రీడల్లోనూ రాణించడం వల్లనే తనకు ఈ అవకాశం లభించిందని అబూబకర్ పేర్కొన్నారు .తన జీవిత ప్రస్థానంలో స్కూలు , కళాశాల యాజమాన్యాల ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. అదేవిధంగా తన ఎదుగుదల , అనుకున్న లక్ష్యం చేరుకునే విషయంలో తల్లిదండ్రులు తనకు మార్గదర్శకులుగా వ్యవహరించారని తెలిపారు. జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానిని సాధించేందుకు అనుక్షణం కృషి పట్టుదలతో శ్రమిస్తే అనుకున్నది సాధించ గలం అన్నారు .యువత సైతం తన ఆలోచనలను సుసాధ్యం చేసుకోవడానికి అవసరమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా అబూబకర్ కు తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు,బంధువులు, మిత్రులు, స్నేహితులు కృతజ్ఞతలతో కూడిన అభినందనలు తెలియజేశారు







# ఋమోడి 11ఏళ్ల పాలనలో దేశం ఎంతో సాధించింది

- మొన్న జరిగిన ఆపరేషన్ సిందూర్ అందుకు నిదర్శనం
- బిజెపి రాష్ట్ర కోశాధికారి , జాగృతి ఇండస్ట్రీస్ ఛైర్మన్ ఓ.శ్రీనివాసరెడ్డి

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:


నరేంద్రమోడీ నేతృత్వంలో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన 11 ఏళ్లలో దేశం ఎంతో సాధించిందని బిజెపి రాష్ట్ర కోశాధికారి, జాగృతి ఇండస్ట్రీస్ చైర్మన్ ఓ.శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. నరేంద్రమోడీ ప్రధానిగా పదవి స్వీకరించి 11ఏళ్లు పూర్తయిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మం నగరంలోని హోటల్ మనర్వాగ్రాండ్లో ఆ పార్టీ జిల్లా కార్యశాల( స్టడీ సర్కిల్) గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జాగృతి ఇండస్ట్రీస్ చైర్మన్ ఓ.శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యశాలకు హాజరైన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంస్కరణలను అమలు చేసిందని, దాంతో పాటు ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేసిందని గుర్తు చేశారు. ముఖ్యంగా కరోనా కష్టకాలంలో మోడీ తీసుకున్న నిర్ణయాలతో ప్రపంచదేశాల చూపు భారత్‌వైపు పడిరదన్నారు. కరోనా నియంత్రణలో మోడీ సాధించిన విజయం అద్వితీయమని, అటువంటి మహనీయుడు మనదేశ ప్రధానిగా ఉండటం గర్వనీయమని కొనియాడారు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియపరచాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు. ముఖ్యంగా మొన్న జరిగిన ఆపరేషన్ సిందూర్ పేరుతో వీరోచిత యుద్ధాన్ని ప్రకటించి పాకిస్తాన్‌లాంటి ఉగ్రదేశాలను కట్టడి చేయడంలో మోడీ నిర్ణయానికి ప్రపంచ దేశాలు షల్యూట్ కొట్టాయని పేర్కొన్నారు. నరేంద్రమోడీ ప్రధానమంత్రి ప్రమాణస్వీకారం చేసి నేటి 11ఏళ్లు పూర్తయిందని, దాంతో పాటు జూన్5న పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 15 వరకు బిజెపి కార్యకర్తలు విధిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. జూన్ 10`11 తేదీల్లో నరేంద్ర మోడీ 11ఏళ్ల పాలనలో సాధించిన విజయాలపై ప్రొఫెషనల్ మీట్లు, ఎగ్జిబిషన్లు నిర్వహించడంతో పాటు, 12, 14 జిల్లాలోని అన్ని మండలాల్లో మండల స్థాయి సంకల్ప సభలు నిర్వహించాలని సూచించారు. జూన్ 23న దివంగత డా॥ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ నిర్వహించాలని నాటి నుండి జూలై 6 వరకు జిల్లాలోని ప్రతి పోలింగ్ బూత్‌లో కనీసం 11 మొక్కలు నాటి పర్యావరణ పట్ల అవగాహన కల్పించాలని కోరారు. ఎమర్జెన్సీ నిర్వహించి కోట్లాది మందిని ఇబ్బందులకు గురి చేసిన ఇందిరాగాంధీ నియంతృత్వ పోకడలను గుర్తు చేసుకుంటూ కాంగ్రెస్‌ను ఎండగట్టే కార్యక్రమాన్ని చేపట్టాలని, తద్వారా కాంగ్రెస్ వలన దేశ ప్రజలు పడ్డ ఇబ్బందులను సమాజానికి తెలియపరచాలని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో బిజెపి శ్రేణులతో పాటు అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

రాబోయేది బిజెపి ప్రభుత్వమే

జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే ప్రతి ఎన్నికల్లోనూ బిజెపి విజయదుందిబి మోగిస్తుందని ఆపార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే బీఆర్ ఎస్, కాంగ్రెస్ ల పట్ల ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని, ఇటీవల ఆపరేషన్ సిందూర్ విజయవంతంతో దేశ ప్రజలకి బిజెపి పట్ల నమ్మకం పెరిగిందని అన్నారు. నరేంద్రమోడీ 11ఏళ్ల పాలనలో తీసుకున్న నిర్ణయాలు, వాటి ఫలితాలను ప్రజలకు తెలియపరచడం ద్వారా పార్టీ పటిష్టతకు కృషి చేయలని పిలుపినిచ్చారు. తెలంగాణలో ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో బిజెపి శ్రేణులు వికసిత భారత్ కోసం మోడీ చేస్తున్న కృషిని సమాజానికి తెలియపరచాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలే అందుకు పునాది కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యశాఖలో పార్టీ రాష్ట్ర నాయకులు గెంటేలా విద్యాసాగర్, కూసంపూడి రవీందర్, శీలం పాపారావు, ఈవీ.రమేష్, నున్నా రవి కుమార్, నంబూరి రామలింగేశ్వరరావు, అల్లిక అంజయ్య యాదవ్, శ్యాం రాథోడ్, బిజెపి మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మీషన్లకు దరఖాస్తులు

ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీనివాస్ శర్మ



ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీనివాస్ శర్మ గురువారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం, మద్దులపల్లి గ్రామంలోని ఎస్.బి.సి.ఇ కాంప్లెక్స్ లో గల ఖమ్మం సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 202526 విద్యా సంవత్సరానికి గాను బి.ఏ, బి.కాం, బి.ఎస్సీ మొదటి సంవత్సరం డిగ్రీ కోర్సులో(ఇంగ్లీష్ మీడియం) ప్రవేశాల కోసం అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీనివాస్ శర్మ తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ కోసం మహిళా అభ్యర్థులు తెలంగాణ ఇంటర్మీడియెట్ బోర్డ్ లేదా ఇతర గుర్తింపు పొందిన బోర్డుల ద్వారా నిర్వహింపబడిన ఇంటర్మీడియెట్ (10+2) పరీక్ష 2025 లో ఉత్తీర్ణత పొంది ఉండాలి. గ్రామీణ ప్రాంత అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1,50,000, పట్టణ ప్రాంత అభ్యర్థుల వార్షిక ఆదాయం రూ.2,00,000 మించకుండా ఉండాలని ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాలలో 'బి.ఏ' లో హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, 'బి.కాం' లో కంప్యూటర్ అప్లికేషన్స్, బిజినెస్ ఎనలిటిక్స్, 'బి.ఎస్సీ' లో ఎంపిసి, ఎంపిసిఎస్, ఎంఎస్సీఎస్, ఎంబిజెడ్సి, బి.జెడ్.సి కోర్సులు అందుబాటులో ఉన్నాయని కాగా ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం కింద ఉపాధి అవకాశాలు గల కోర్సులను సైతం ఎంపిక చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తునకు పదవ తరగతి మార్కుల మెమో (అటెస్టెడ్), ఇంటర్మీడియెట్ మార్కుల మెమో (అటెస్టెడ్), అదేవిధంగా జనవరి 1, 2025 తర్వాత తహసీల్దార్ చే పొందిన ఆదాయ, కుల ధ్రువీకరణపత్రం లు, ఐదు పాస్ పోర్ట్ ఫోటోలు జతపరిచి జూన్ 23, 2025 సాయంత్రం 4 గంటల లోగా కళాశాలలో అందజేయాలన్నారు.

అడ్మిషన్లు పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను అనుసరించి ఇవ్వబడుతాయన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థలు నాణ్యమైన విద్యనందిస్తున్నాయని అడ్మిషన్ పొందిన విద్యార్థికి ఉచిత పౌష్టికాహారం, వసతి, పుస్తకాలు, స్టేషనరీ, దుస్తులు సొసైటీ సమకూరుస్తుందని, డిగ్రీ అనంతరం ప్లేస్మెంట్ అవకాశాలు కూడా కల్పిస్తున్నామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.



# సునీల్ కుటుంబానికి అండగా ఉంటాం

- టిడబ్ల్యుజెప రాష్ట్ర అధ్యక్షుడు వెంకన్న నాయక్

ములుగు,తెలంగాణ ముచ్చట్లు:

ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ములుగు జిల్లా గౌరవ అధ్యక్షుడు, సాక్షి స్టాఫ్ రిపోర్టర్ బానోత్ సునీల్ నాయక్ అకస్మాత్తుగా గుండెపోటుతో మృతిచెందిన ఘటనపై టిడబ్ల్యుజెఏ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వెంకన్న నాయక్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

బుధవారం ఉదయం సునీల్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వెంకన్న నాయక్, రాష్ట్ర కమిటీ తరపున కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని పాడే మోశారు. ట్రైబల్ జర్నలిస్టుల తరపున సునీల్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఏ జర్నలిస్టుకు ఇబ్బంది వచ్చినా తన గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని భరోసానిచ్చారు.

సునీల్ మరణం వ్యక్తిగతంగా, సంఘానికి తీరనిలోటని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు రవి నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాము నాయక్, కోశాధికారి భీముడు, సహాయ కార్యదర్శి ఏకాంబరం, మహిళా కన్వీనర్ కళ్యాణి, ములుగు జిల్లా అధ్యక్షుడు వెంకన్న, భాస్కర్ నాయక్, లావుడియా రాజు నాయక్, అజ్మీర వెంకటేష్, పోరిక రాజేష్ సహా పలువురు జర్నలిస్టులు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.







# ఐఐటి సీటు సాధించిన గురుకుల విద్యార్థిని శ్రావణి కుమారి

ప్రిన్సిపాల్ తుమ్మల విజయదుర్గ

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు: ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం దానవాయిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలకు చెందిన టి శ్రావణి కుమారి ఐఐటీలో సీటు సాధించిందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ తుమ్మల విజయదుర్గ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆల్ ఇండియా స్థాయిలో జేఈఈ అడ్వాన్స్ పరీక్షలో దానవాయిగూడెం ఎస్సి గురుకుల కళాశాలకు చెందిన టి శ్రావణి కుమారి 3310 ర్యాంకుతో ఐఐటీలో సీటు సాధించిందని, అదేవిధంగా అదే కళాశాలకు చెందిన ఎం. ఉషారాణి, పి క్రోశ్మ, జి.భవాని లు ఐఐటీ ప్రిపరేటరీ కోర్సులకు అర్హత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తుమ్మల విజయదుర్గ మాట్లాడుతూ... అట్టడుగు వర్గాలకు చెందిన ఈ నిరుపేద బిడ్డలు దేశంలోని ప్రతిష్టాత్మక యూనివర్సిటీలలో సీట్లు సాధించడం గొప్ప విషయమన్నారు. పటిష్టమైన ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో పోటీ పరీక్షలకు సరైన శిక్షణ ఇవ్వడం ద్వారా ఐఐటీ సీట్లు సాధించామన్నారు. ఉత్తమ ర్యాంకులతో ఐఐటి సీట్లు సాధించిన విద్యార్థినులను వైస్ ప్రిన్సిపాల్ కె. రంగారావు, డి.పి ప్రవీణ, షలోమి, శీలం ప్రసాద్, మందుల వెంకన్న, కళాశాల సిబ్బంది అభినందించారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు

**వర్ధన్నపేట,తెలంగాణ ముచ్చట్లు:**

మండల పరిధిలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన రాజిడి అశోక్ రెడ్డి కుమార్తె అనన్య రెడ్డి - శ్రీకాంత్ రెడ్డి వివాహ మహోత్సవం చెంగిచెర్ల 'ఎక్స్' రోడ్‌లోని హోటల్ టులిప్స్ గ్రాండ్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వధూవరుల దంపతులు దీర్ఘాయుష్షుతో, ఆనందంగా జీవితాన్ని గడపాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలు పూర్తి చేయాలి...

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను అధికారులు చిత్తశుద్ధి తో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్, మధిర రైతు వేదికలో మధిర నియోజకవర్గ వివిధ శాఖల అధికారులతో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అందరు ఉద్యోగులు సమయపాలన పాటించాలన్నారు. అన్ని శాఖల వారు విధిగా సమావేశాలు నిర్వహించుకొని, పరస్పరం సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబందించిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సకాలంలో అందేలా చూడాలన్నారు. రాబోయే వర్షకాలం దృష్టిలో వుంచుకొని శిధిలావస్థలో వున్న భవనాలను గుర్తించి, తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలను వ్యక్తిగత శ్రద్ధ తో పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్ష లో వివిధ శాఖలకు చెందిన మధిర నియోజకవర్గ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరణ..

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.

గురువారం కొణిజర్ల మండలం మునగాల గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును తనిఖీ చేసి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణను, రిజిస్టర్ లను పరిశీలించి, రెవెన్యూ సదస్సు నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు.

హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతిలో అవకాశం ఉందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించు కోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోస పూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందనీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ గిరి, ఆర్.ఐ. రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ దినోత్సవం సందర్భంగా సైకిల్ ర్యాలీ,మొక్కల నాటింపు

**వరంగల్,తెలంగాణ ముచ్చట్లు:**

జూన్ 5 "ప్రపంచ పర్యావరణ దినోత్సవం "ను పురస్కరించుకుని వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కోర్టు ప్రాంగణం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సైకిల్ ర్యాలీని వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు మరియు న్యాయ సేవాధికార సంస్థల చైర్మన్లు బి.వి. నిర్మలాగీతాంబ, ఎ. పట్టాభిరామారావు జెండా ఊపి ప్రారంభించారు.






ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఆరోగ్యకరమైన, పచ్చని భూమిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మొక్కలను కాపాడటం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి చర్యల ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించగలమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తులు నారాయణ బాబు, బి. అపర్ణా దేవి, న్యాయ సేవాధికార సంస్థల కార్యదర్శులు ఎం. సాయి కుమార్, క్షమాదేశ్ పాండే, ఇతర న్యాయమూర్తులు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సందీప్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, సైక్లిస్ట్ తేజా రెడ్డి, కె.యం. సి.ఎ. జె.టీం (వావ్ వరంగల్) సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో క్రీడల్లో రాణించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- జేఎన్ఎస్ లో ముగిసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో వివిధ క్రీడాంశాలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రానున్న రోజుల్లో జిల్లా రాష్ట్ర జాతీయస్థాయిలో క్రీడల్లో రాణించి మంచి గుర్తింపును పొందాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు.

గురువారం హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాల ముగింపు వేడుకలను నిర్వహించారు.

వేసవి క్రీడా శిక్షణ శిబిరాల ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరై మాట్లాడుతూ వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో పాల్గొన్న క్రీడాకారులు భవిష్యత్తులోనూ క్రీడాంశాల్లో ప్రతిభను చాటుతూ కొనసాగాలన్నారు. క్రీడాకారులుగా రాణించడం ద్వారా భవిష్యత్తులో స్పోర్ట్స్ కోటాలో విద్యా, ఉద్యోగ అవకాశాలను సాధించేందుకు ఉపయోగపడుతుందన్నారు. విద్యా ఉద్యోగ అవకాశాలు స్పోర్ట్స్ కోటాలో ఉన్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సహించాలన్నారు. హనుమకొండ జిల్లాలో ఇంతకుముందు కంటే ఇప్పుడు ఎక్కువ సంఖ్యలో వివిధ




క్రీడాంశాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. జిల్లా యువజన, క్రీడాధికార సంస్థ, వివిధ క్రీడా అసోసియేషన్లు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో అధిక సంఖ్యలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో పాల్గొన్నారని పేర్కొన్నారు. 36 రోజులపాటు విజయవంతంగా నిర్వహించిన ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో పాల్గొన్న క్రీడాకారులందరికీ అభినందనలు తెలియజేశారు. ప్రతి చిన్నారి ఏదో ఒక క్రీడాంశాలలో పాల్గొనాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో కోచ్ లు, రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులు క్రీడల ప్రాముఖ్యతను తెలియజేశారని అన్నారు. క్రీడలలో పాల్గొనడం వలన శారీరక దృఢత్వంతో పాటు ప్రస్తుత పరిస్థితుల్లో మానసిక స్థైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. క్రీడలలో పాల్గొనడం ద్వారా వివిధ రకాల నైపుణ్యాలు పెంపొందుతాయని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, సమయపాలన, టీం స్పిరిట్, ఏకాగ్రత అలవడతాయన్నారు. తద్వారా బావి జీవితంలో విజయం




సాధిస్తారని పేర్కొన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలతో పాటు జిల్లా యువజన క్రీడాధికార సంస్థ ఆధ్వర్యంలో రెగ్యులర్ గా వివిధ క్రీడాంశాలలో శిక్షణ ఇస్తారని, చిన్నారులకు ఇష్టమైన, ఆసక్తి ఉన్న క్రీడాంశాలలో పాల్గొనే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. విద్యతోపాటు క్రీడల్లో తమ పిల్లలను తల్లిదండ్రులు ప్రోత్సహించినట్లయితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా తయారవుతారని అన్నారు. ఇటీవల నిర్వహించిన సీఎం క పోటీల్లో మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో మంచి పేరును తీసుకువచ్చారని అన్నారు. డీఎస్సీ ఆధ్వర్యంలో జిమ్నాస్టిక్ హాల్, ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ మరమ్మతు, అభివృద్ధి పనుల నిమిత్తం రూ. 1.30 కోట్ల నిధులను కేటాయించినట్లు పేర్కొన్నారు. వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకున్న చిన్నారులు, ప్రోత్సహించిన తల్లిదండ్రులు, క్రీడల్లో రాణించే విధంగా కృషి చేసిన కోచ్ లు, అసోసియేషన్ల ప్రతినిధులకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ ఎండి అజీజ్ ఖాన్ మాట్లాడుతూ వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో ఎక్కువమంది పాల్గొనే విధంగా ప్రోత్సహించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. క్రీడల్లో రాణించే తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. జిల్లా యువజన క్రీడల అధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. జేఎన్ఎస్ స్టేడియం అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని అన్నారు.

అనంతరం వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడా కారులకు బహుమతులు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి శ్యాం ప్రసాద్, నెట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు లిల్లీ ఫ్లోరెన్స్, వాలీబాల్ అసోసియేషన్ ప్రతినిధులు యాదిరెడ్డి, కోచులు నరేందర్, శ్రీమాన్, ఎండి అఫ్జల్, జీవన్ గౌడ్, వెంకటేశ్వర్లు, రమేష్, దేవిక, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు అందించాలి...

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు అందించి, ప్రజల్లో నమ్మకం పెంచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్, వైరా ఏరియా ఆసుపత్రి, ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు.

ఆసుపత్రుల్లో అందుతున్న సేవలు, పరీక్షల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, అనుమతి లేకుండా గైర్హాజరు అవడానికి వీలులేదని అన్నారు.

అనంతరం భూ భారతి సర్వే పైలట్ ప్రాజెక్ట్ క్రింద చేపడుతున్న ఎర్రుపాలెం మండలం ములుగుమాడు లో సర్వే ప్రక్రియను తనిఖీ చేశారు. ఇంతవరకు జరిగిన సర్వే పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. సర్వే ప్రక్రియ నిర్ణీత సమయంలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.



## భూభారతి రెవెన్యూ సదస్సును పరిశీలించిన జిల్లా కలెక్టర్

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారం కోసం స్థానికులు దరఖాస్తు చేస్తుండగా రెవెన్యూ అధికారులు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, ఆన్లైన్ చేస్తున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సు సందర్భంగా అర్జీల స్వీకరణకు ఏర్పాటు చేసిన వివిధ సహాయక కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఇప్పటి



వరకు వచ్చిన దరఖాస్తుల గురించి అధికారులు సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ సదానందం, నాయబ్ తహసిల్దార్ సంతోష్ కుమార్, ఎంపీడీవో అనిల్ కుమార్, రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్,అధికారులు*

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఆవరణలో వివిధ రకాల పండ్ల మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, అధికారులు మొక్కలు నాటి నీళ్లు పోశారు. కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విరివిగా మొక్కలు నాటి



సంరక్షించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జడ్పీ సీఈవో విద్యాలత,జిల్లా అధికారులు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ కుమార్, లక్ష్మీ రమాకాంత్, చంద్రశేఖర్, రవీందర్ సింగ్, కలెక్టరేట్ పాలనాధికారి గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక






# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- సయ్యద్ నగర్ లో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలన

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**


ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి పరిధిలోని సయ్యద్ నగర్ లో పలువురు లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు కొనసాగుతుండగా వాటిని అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

ఇండ్ల నిర్మాణాలకు ఇప్పటివరకు ఎంత ఖర్చయిందని, నిర్మాణ సామగ్రిని ఎక్కడి నుంచి తెచ్చుకుంటున్నారని, ఎప్పటిలోగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకుంటారని లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల పురోగతి, బిల్లుల చెల్లింపు తదితర వివరాలను స్థానిక పంచాయతీ కార్యదర్శి జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతంగా చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా గృహ నిర్మాణ శాఖ డీఈ సిద్ధార్థ నాయక్, ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్, ఇతర అధికారులతో పాటు ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కమిటీ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్ ఫలితాల్లో మెరిసిన పల్లగుట్ట జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులు

- ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్-కమ్ మెరిట్ స్కాలర్‌షిప్) పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు
- పళ్ళగుట్ట పాఠశాల నుంచి 8 మంది విద్యార్థులు ఎంపిక

**చిల్పూర్,తెలంగాణ ముచ్చట్లు:**



తెలంగాణ వ్యాప్తంగా విడుదలైన ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్‌కమ్ మెరిట్ స్కాలర్‌షిప్) పరీక్ష ఫలితాల్లో జనగామ జిల్లాకు చెందిన పల్లగుట్ట పాఠశాల విద్యార్థులు రికార్డు స్థాయిలో ప్రతిభను చాటారు. ఒకే పాఠశాల నుంచి ఏకంగా ఎనిమిది మంది విద్యార్థులు ఎంపిక కావడం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇదే తొలిసారి కావడం విశేషం. ఇప్పటి వరకు జిల్లాలో ఎలాంటి పాఠశాలకూ అందని ఘనతను సాధించిన పల్లగుట్ట పాఠశాల విద్యార్థులు తమ శ్రమతో మరియు ఉపాధ్యాయుల మార్గనిర్దేశంతో సుస్పష్టమైన విజయాన్ని నమోదు చేశారు. ఈ ఫలితంతో పాఠశాల పేరు రాష్ట్రవ్యాప్తంగా గౌరవంగా చర్చకు వస్తోంది. విద్యార్థులకు మంచి భవిష్యత్‌ను అందించే దిశగా పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమిష్టి కృషికి ఫలితంగా ఈ విజయాన్ని సాధించగలిగామని పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి. ఎంపికైన విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

- ముప్పారంలోని రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**




ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం లబ్ధిదారులకు అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారంలోని 17 వ నెంబర్ రేషన్ దుకాణాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.

ఈ రేషన్ దుకాణానికి ఎన్ని క్వింటాల బియ్యం వచ్చింది, ఎంత పంపిణీ చేశారు, ఏయే సమయంలో లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేస్తున్నారు, కొత్త రేషన్ కార్డులు ఎన్ని వచ్చాయి, కుటుంబ సభ్యుల పేర్ల చేర్పుల కార్డులు ఉన్నాయా అని డీలర్ కందుకూరి కమల ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రేషన్ షాప్ కు వచ్చిన బియ్యం బస్తా లను పరిశీలించారు. రేషన్ బియ్యం తీసుకునేందుకు అక్కడికి వచ్చిన కార్డుదారులతో కలెక్టర్ మాట్లాడారు. గత నెలలో వచ్చిన సన్న బియ్యన్ని తీసుకున్నారా, ఎన్ని కిలోలు తీసుకున్నారు, సన్న బియ్యం ఎలా ఉన్నాయని లబ్ధిదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీలో ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా అందజేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కొమరయ్య, ధర్మసాగర్ తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, నాయబ్ తహసిల్దార్ సంతోష్ కుమార్, తదితరులతోపాటు స్థానికులు పాల్గొన్నారు.

# సుష్మిత డెంటల్ క్లినిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**



కాకాజీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సుస్మిత డెంటల్ క్లినిక్‌ను స్థానిక శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. డాక్టర్ సుష్మిత నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ డెంటల్ క్లినిక్ ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, "స్వస్త్య సేవల విస్తరణలో యువ వైద్యులు ముందుకు రావడం అభినందనీయం. సమర్థవంతమైన వైద్యం అందించడం ద్వారా ప్రజలకు సేవ చేయాలి" అన్నారు. నూతనంగా ప్రారంభమైన డెంటల్ క్లినిక్ ద్వారా స్థానికులకు అవసరమైన దంత వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ సుష్మిత, డాక్టర్ నాగరాజులను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, ప్లాస్టిక్‌పై యుద్ధం చేద్దాం



**లగ్దారం,తెలంగాణ ముచ్చట్లు:**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని లగ్దారం గ్రామంలో ప్రపంచ పర్యావరణ సంస్థ (డబ్ల్యుఈఒ) ఆధ్వర్యంలో మొక్కల నాటే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ కార్యదర్శి పద్మ ఆధ్వర్యంలో చేపట్టగా, లగ్దారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో ఆమె ప్రధానపాత్ర పోషిస్తున్నారని సంస్థ అధ్యక్షులు డాక్టర్ సీ హెచ్ భద్ర ప్రశంసించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి రామకృష్ణ, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు మాచిన్నూరి రామకృష్ణ, ఏఎన్ఎం నిర్మల, ఆశ వర్కర్లు, పంచాయతీ సిబ్బంది గీత, ఇలియాస్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.

సంస్థ బృందంతో పాటు పర్యావరణ ప్రేమికులు, కార్యకర్తలు పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని డాక్టర్ భద్ర హర్షంగా అభినందించారు. 202526 నాటికి భూగోళాన్ని ప్లాస్టిక్ రహితం చేయాలన్న లక్ష్యంతో అందరూ కలసి పని చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగం వలన భూమి సారవంతత తగ్గిపోతోందని, దీనివల్ల అనేక వ్యాధులు, సమస్యలు తలెత్తుతున్నాయని హెచ్చరించారు.

ప్రతిరోజూ మానవుడు తీసుకునే ఆహార పదార్థాల్లో 2 నుండి 4 గ్రాముల మైక్రోప్లాస్టిక్ కలుస్తోందని, ఇవి రసాయనిక ప్రభావాలతో కలుషితమవుతూ ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని వివరించారు. యువత, చిన్నారులు, మహిళలు క్యాన్సర్ వంటి తీవ్ర వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్లాస్టిక్‌ను రీసైకిల్ చేయడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలనీ, పాఠశాలలు, దేవాలయాలు, ఇతర ప్రజా ప్రదేశాల్లో సంస్థ విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఈ పోరాటంలో పౌరులు, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు సమిష్టిగా పాల్గొనాలని కోరారు.

గత రెండు దశాబ్దాలలోనే భూగోళానికి ఐదు లక్షల సంవత్సరాలకు సరిపడే ప్లాస్టిక్ వ్యర్థాలను దేశాలు విడువడంతో సముద్రజలాలలో జీవవైవిధ్యం నాశనమైపోతోందని, భూమి కలుషితం అయి జీవజాతుల అంతరించదలచిన ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో, పర్యావరణ సంస్థ బృందం, పర్యావరణ ప్రేమికులు మొక్కలు నాటి, ప్లాస్టిక్ రహిత భూగోళ నిర్మాణం కోసం కట్టుబడి పని చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# బడిబాట సన్నాహక సమావేశంలో విద్యాభివృద్ధిపై చర్చ

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**



జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని డాక్టర్ అబ్దుల్ కలాం టీచింగ్‌లర్నింగ్ సెంటర్ భవనంలో బడిబాట కార్యక్రమానికి సంబంధించిన సన్నాహక సమావేశం బుధవారం నిర్వహించబడింది. ఈ సమావేశానికి మండల విద్యాధికారి డాక్టర్ రాథ్గన్ అధ్యక్షత వహించగా, ఇన్‌చార్జి ధర్మ ప్రకాష్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మండల అభివృద్ధి అధికారి అనిల్ కుమార్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ముద్రించిన పాంప్లెట్లను ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న మెరుగైన సదుపాయాలు, నాణ్యమైన విద్య పట్ల అవగాహన పెంచుతూ, వివిధ గ్రామాల తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పిలుపునిచ్చారు.

సంఘనిర్మాణ అధికారిగా హాజరైన బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, జూన్ 6 నుండి 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంబంధ కార్యక్రమాలను గ్రామ స్థాయిలో విద్యాభిమానుల భాగస్వామ్యంతో నిర్వహించాలని కోరారు. డాక్టర్ రాథ్గన్, బడిబాట శిబిరాల్లో ప్రతిరోజూ చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలను ఉదాహరణలతో వివరించారు. మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల్లో అమలు చేస్తున్న ఉత్తమ పద్ధతులను సమావేశంలో పంచుకున్నారు.

ఈ సమావేశంలో ప్రథమ ఉపాధ్యాయులు మురళి, శ్రీనివాస్, నాగేశ్వరి, సునంద, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు సన్నద్ధత ప్రకటించారు.



# సంక్షేమం కోరుతున్న అసంఘటిత కార్మికులు

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నంలో రాష్ట్రంలోని కార్మిక సంఘాల నాయకులను పోలీసులు అడ్డుకోవడం, అరెస్టు చేయడం తీవ్ర ఆందోళనకు గురి చేసింది. గత నెల 26న సీఎం కార్యాలయానికి వినతిపత్రం అందజేయడానికి వెళ్లిన బిఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ధరిపెల్లి చంద్రం, ఇతర జిల్లాల కార్మిక నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.


ఈ ఘటనపై బిఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రమశక్తి అవార్డు గ్రహీత డా. గిన్నారపు మహేందర్ స్పందిస్తూ — "సుమారు 50 మంది కార్మికులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్తే మమ్మల్ని పోలీసులు అడ్డుకున్నారు. చివరికి సీఎం పీఏకి వినతిపత్రాన్ని అందజేసే వీలు కలిగింది. మూడురోజుల లోసీఎం ని కలిసే అవకాశం కల్పిస్తామని చెప్పారు. అయితే ఇప్పటికి పది రోజులు అవుతోంది. స్పందన లేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి కార్మికుల సంక్షేమానికి సంబంధించి ప్రమాద బీమా రూ.10 లక్షలు, పెన్షన్ రూ.5000 వందించడం వంటి హామీలు ఇచ్చినప్పటికీ, నాణ్యమైన అమలు లేకపోవడం వల్ల కార్మికులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారని మహేందర్ అన్నారు. కార్మిక సంక్షేమ బోర్డు నుండి రావాల్సిన పథకాలు ముమ్మాటికీ అవసరమైనవేనని, వాటి అమలులో పారదర్శకత, న్యాయం ఉండాలని కోరారు.

అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల శ్రమ ఫలితంగా లక్షలాది రూపాయల సెస్సు ఆదాయంగా భద్రత నిధులుగా ప్రభుత్వం అందుకుంటోందని గుర్తు చేశారు. ఈ నిధులను కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. "ప్రమాదాల్లో చనిపోయే కార్మికుల కుటుంబాలకు ఆర్థిక అండగా నిలవాలి. గత పదేళ్లుగా కార్మిక శాఖ నిధులు ఇతర శాఖలకు మళ్లించడంవల్ల పథకాలు నిలిచిపోయాయి. నిజమైన కార్మికులు వంచితులవుతున్నారు. దళారుల సిఫారసుతో కూడిన దరఖాస్తులకే లబ్ధి లభిస్తోంది" అని మండిపడ్డారు.నిజమైన కార్మికుల సంక్షేమం కోసం అధికారులు బాధ్యతతో పని చేయాలని, ఆధారాలు లేని కార్మిక కుటుంబాల్లో వెలుగు నింపే నూతన నైపుణ్యాన్ని తాము కనబరిచే సమయం ఇది అని పేర్కొన్నారు.

## ప్రమాదవశాత్తు భవనం పై నుంచి నీటిలో పడి బాలుడి మృతి

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**



తొమ్మిదవ తరగతి చదువుతున్న ఓ బాలుడు ప్రమాదవశాత్తు భవనం పై నుంచి జారి నీటిలో పడి మృతి చెందిన ఘటన ధర్మసాగర్ మండలకేంద్రంలో చోటుచేసుకుంది. ఫిర్యాదుదారుడు సుంకనపల్లి రంజిత్ కుమార్ తన కుమారుడు సుంకనపల్లి సాత్విక్ (వయసు 12) గురించి పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం...

జూన్ 4 న సాయంత్రం 6 గంటల సమయంలో సాత్విక్ తన స్నేహితులతో కలిసి ఇంటి సమీపంలో నిర్మాణంలో ఉన్న గంకిటి శ్రీనివాస్ రెడ్డి భవనంపైకి ఎక్కి ఆడుకుంటున్న సమయంలో, ప్రమాదవశాత్తు అతడి కాలుజారి లిఫ్ట్ గాలంలో పడిపోయాడు. గాలంలో నీరు ఉండటంతో నీటిలో మునిగి గల్లంతయ్యాడు.

పక్కనే ఉన్న చిన్నారి గంకిటి ఆదిత్ (వయసు 8) ఈ సంఘటనను గమనించి పెద్దలకు సమాచారం ఇవ్వగా, కుటుంబ సభ్యులు వెంటనే అక్కడికి వచ్చి, సాత్విక్‌ను వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. అయితే అప్పటికే సాత్విక్ మృతిచెందినట్టు డాక్టర్లు నిర్ధారించారు.

ఈ విషాద ఘటనపై మృతుడి తండ్రి సుంకనపల్లి రంజిత్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ధర్మసాగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు సబ్ ఇన్‌స్పెక్టర్ షేక్ జానీ పాషా తెలిపారు. ఈ మృతికి ఎవరిపైనా అనుమానం లేదని ఫిర్యాదులో పేర్కొనబడింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# పోలీసులు వద్దని మొత్తుకున్నా వినని ఆర్‌సిబి యాజమాన్యం!

ఆర్‌సిబి 2025 ఐపిఎల్ టైటిల్ గెలుపును జరుపుకునేందుకు బెంగళూరులో ఊరేగింపు జరగాలని ప్లాన్ అయింది. పోలీసుల కఠిన హెచ్చరికలను ఆర్‌సిబి యాజమాన్యం పట్టించుకోకపోవడం కారణంగా చిన్నస్వామి స్టేడియం వెలుపల ఘనంగా జరిగిన వేడుకలో భారీ కలహం జరిగింది. ఈ సంఘటనలో కనీసం 11 మంది ప్రాణాలు పోయి సామాజిక ఆందోళన రేగింది. పోలీసుల సూచనల్ని మర్యాదగా తీసుకుని భద్రతా చర్యలను మెరుగుపర్చాల్సిన అవసరం స్పష్టం అయ్యింది. భవిష్యత్తులో ఇలాంటి విషమ పరిస్థితుల నివారణకు కఠిన నియమాలు అమలు చేయాలి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 2025 ఇండియన్ ప్రీమియర్ లీగ్ టైటిల్ విజయం అనంతరం నిర్వహించాల్సిన విజయోత్సవ ఊరేగింపును పోలీసులు ఆపాలని కఠిన హెచ్చరికలు జారీ చేయడం అత్యంత విషాదకర పరిణామాలకు దారి తీసింది. బెంగళూరు ఎం చిన్నస్వామి స్టేడియం వెలుపల భారీ తోపులాటలో కనీసం 11 మంది ప్రాణాలు కోల్పోవడం సాంఘిక చైతన్యానికి పటాకీలా వలిగింది. ఆర్‌సిబి విజయానికి అభిమానులు ఉత్సాహంగా స్పందించగా, బుధవారం సాయంత్రం జరగనున్న ఊరేగింపుకు ముందే నగరం గుమిగూడిపోయింది. ఉదయం నుంచే అభిమానులు స్టేడియం చుట్టూ సేకరమైన నేపథ్యంలో, భారీ గందరగోళం, ట్రాఫిక్ సమస్యలు పెరిగాయి. పోలీసులు, ట్రాఫిక్ అధికారులు అనేకసార్లు సోషల్ మీడియాలో అప్రమత్తం చేస్తూ, ఊరేగింపును నిర్వహించకూడదని, భద్రత చర్యలను పక్కాగా తీసుకోవాలని హెచ్చరించారు. బెంగళూరు విధానసౌధం నుంచి చిన్నస్వామి స్టేడియం వరకు బహిరంగ బస్సు సర్వీసులను కూడా నిరోధించారు. డెక్కన్ హెరాల్డ్ నివేదిక ప్రకారం, ఆర్‌సిబి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం కూడా భావోద్వేగాలు చల్లబడే వరకు వేడుకలను వాయిదా వేయాలని కోరినట్లు తెలుస్తోంది. ఫ్రాంచైజీ మంగళవారం రాత్రి నుండి ప్రభుత్వంతో కలిసి బుధవారం జరగనున్న ఈ వేడుకలను నిలిపివేయాలని, బదులుగా వచ్చే



ఆదివారం పూజా కార్యక్రమాలు, విజయోత్సవాలు నిర్వహించాలని సిఫార్సు చేసింది. ఐపీఎల్ షెడ్యూల్ లోని ఇండోపాక్ వివాదం కారణంగా క్రీడాకారులు ఇప్పటికే వాయిదా పడిన షెడ్యూల్ తో ఇబ్బంది పడుతున్నారు. దీంతో, విదేశీ ఆటగాళ్లను వారి అంతర్జాతీయ దర్యాప్తుల కోసం వెంటనే విడుదల చేయాల్సి వచ్చింది. ఆర్‌సిబి ఫ్రాంచైజీ అధికారుల ప్రకారం, ''ఆటగాళ్లు ముఖ్యంగా విదేశీ సభ్యులు ఈ రోజు లేదా రేపు వెళ్లిపోతారని'' వారు అంటున్నారు. అందుకే వేడుకలను వాయిదా వేయడం తప్ప మరొక మార్గం లేకపోయింది. ఒక పోలీసు అధికారి ప్రకారం, ''మేము వారి ఆకలిని అర్థం చేసుకున్నప్పటికీ, ఊరేగింపును నిర్వహించడం ప్రమాదకరమే. ప్రజల భద్రత ముఖ్యమైనది, కాబట్టి ఒకే చోటలో, సరైన విధానంతో వేడుకలు జరగాలి. ఆటగాళ్లను స్టేడియంకు తీసుకెళ్లి అక్కడే వేడుకలను పూర్తి చేయాలని చెప్పాం.'' అని వెల్లడిరచారు. మంగళవారం ఉదయం 5:30 గంటల వరకు పోలీసులు, కమిషనర్ నుండి కానిస్టేబుళ్ళ వరకు వీధుల్లో తపాలా పండిస్తూ, ఘనంగా పనిచేశారు. ఇది ఆర్‌సిబి విజయోత్సవ వేడుకలు ప్రతిఫలించాల్సిన సమయంలో, పెద్ద గాంధర్వానికి మారడం రాష్ట్రానికి ఒక పెద్ద ఆందోళనగా మారింది. దీంతో క్రీడాకారులు, అభిమానులు, అధికారులు ఈ పరిస్థితుల నుండి పాఠాలు నేర్చుకుని భవిష్యత్తులో మరింత శ్రద్ధగా, నియమాలు పాటిస్తూ భద్రతా చర్యలను పక్కాగా అమలు చేయాల్సిన అవసరం స్పష్టమైంది.

# ఆర్‌సిబి పై బిసిసిఐ సీరియస్



ఆర్సీబీ ఐపీఎల్ విజయోత్సవ వేడుకల సందర్భంగా బెంగళూరులో జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించగా, అనేక మంది గాయపడ్డారు. బిసిసిఐ కార్యదర్శి దేవజిత్ సైకియా, ఆర్‌సిబి మేనేజ్‌మెంట్‌పై వేడుకలను సరిగ్గా ప్లాన్ చేయకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఘటనను ఆయన తీవ్రంగా ఖండిరచారు. ఆర్సీబీ విక్టరీ సెలబ్రేషన్స్ సందర్భంగా బెంగళూరులో చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటనపై బీసీసీఐ స్పందించింది. సెలబ్రేషన్స్‌ను సరిగ్గా ప్లాన్ చేసి ఉండాల్సింది అంటూ ఆర్సీబీ మేనేజ్‌మెంట్‌పై బీసీసీఐ ఆగ్రహం వ్యక్తం చేసింది. బుధవారం (జూన్ 4) బెంగళూరు నగరంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ వేడుకలను మరింత మెరుగ్గా ప్లాన్ చేసి ఉండాల్సిందని బిసిసిఐ కార్యదర్శి దేవజిత్ సైకియా అభిప్రాయపడ్డారు. సన్నాహక లోపాల కారణంగా 11 మంది ప్రాణాలు కోల్పోవడానికి, గాయపడటానికి దారితీసిన ఈ సంఘటనను ఆయన తీవ్రంగా ఖండిరచారు. 18 సంవత్సరాల తర్వాత Rజదీ తొలిసారిగా ఐపిఎల్ గెలిచినందున బెంగళూరులో ఇది చిరస్మరణీయమైన రోజుగా భావించారు, కానీ వేడుకలు విషాదాన్ని మిగిల్చాయి. ఛాంపియన్ జట్టును చూసేందుకు చిన్నస్వామి స్టేడియం వెలుపల దాదాపు 2 లక్షల మంది అభిమానులు గుమ్మిగూడారు. పోలీసులు భారీ జనసమూహాన్ని నియంత్రించలేకపోయారు. ఇది తీవ్ర గందరగోళానికి దారితీసింది. "ఇది చాలా దురదృష్టకరం. ప్రజలు క్రికెటర్ల పట్ల పిచ్చిగా ఉన్నారు. నిర్వాహకులు దీన్ని బాగా ప్లాన్ చేసి ఉండాలి. మృతుల కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను" అని సైకియా తెలిపారు. "ఇంత పెద్ద విజయోత్సవ వేడుకను నిర్వహించేటప్పుడు, సరైన జాగ్రత్తలు, భద్రతా చర్యలు తీసుకోవాలి. ఎక్కడో కొన్ని లోపాలు ఉన్నాయి. ఐపీఎల్ ఇంత అద్భుతంగా ముగిసిన తర్వాత, ఇది యాంటీ-క్లైమాక్స్" అని ఆయన అన్నారు. గత సంవత్సరం రోహిత్ శర్మ కెప్టెన్సీలో టీం ఇండియా టీ20 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత ముంబైలో బీసీసీఐ నిర్వహించిన ఓపెన్ బస్ పరేడ్‌ను దేవజిత్ సైకియా ఉదహరించారు . ముంబైలో ఈ కార్యక్రమాన్ని మరింత మెరుగ్గా ప్లాన్ చేశారని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ కప్ గెలిచిన జట్టును స్వాగతించడానికి ముంబైలో భారీ సంఖ్యలో జనం గుమ్మిగూడారు. ఆటగాళ్లను సత్కరించిన వాంఖడే స్టేడియం కూడా కిక్కిరిసిపోయింది. అయితే, ఈ కార్యక్రమం సరిగ్గా ప్లాన్ చేశారు. అందుకే ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు అని అన్నారు.



## సెప్టెంబర్ 5న థాయ్ లాండ్‌తో భారత్ ఢీ

ఆసియా కప్ మహిళల హాకీ టోర్నమెంట్ షెడ్యూల్ విడుదలైంది. చైనాలోని హాంగ్జౌ వేదికగా సెప్టెంబర్ 5 నుంచి ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుంది. 10 రోజుల పాటు జరిగే ఈ టోర్నీలో మొత్తం 8 జట్లు టైటిల్ కోసం పోటీ పడనున్నాయి. గ్రూప్‌బిలో ఉన్న భారత మహిళల హాకీ జట్టు తన తొలి లీగ్ మ్యాచ్‌ను థారులాండ్‌తో తలపడనున్నట్లు హాకీ ఇండియా (హెచ్‌ఐ) బుధవారం వెల్లడిరచింది. గత ఎడిషన్‌లో కాంస్యం సాధించిన టీమిండియా ఈసారి స్వర్ణ పతకంపై గురిపెట్టింది. ఈ టోర్నీ విజేత 2026 మహిళల ఎఫ్‌ఐహెచ్ ప్రపంచకప్ నేరుగా అర్హత సాధించనుంది. ఈ టోర్నీలో ఆడే 8జట్లను రెండు గ్రూప్‌లుగా విభజించారు. పూల్‌ఏలో చైనా, కొరియా, మలేషియా, చైనీస్ తైపీ ఉండగా.. పూల్‌బిలో భారత్, జపాన్, సింగపూర్, థారులాండ్ జట్లు ఉన్నాయి. తొలి మ్యాచ్‌లో భారత జట్టు థారులాండ్‌తో సెప్టెంబర్ 5న తలపడనుండగా.. 6న డిఫెండిరగ్ ఛాంపియన్ జపాన్, 8న సింగపూర్ తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ టోర్నీకి భారతజట్టు కెప్టెన్‌గా సలీమా టెటే ఎంపికైన విషయం తెలిసిందే. 2017లో చివరిసారిగా భారత జట్టు ఆసియా కప్ విజేతగా నిలిచింది.

## ఇంగ్లాండ్ క్లీన్‌స్వీప్ ఏడు వికెట్ల తేడాతో గెలుపు


వెస్టిండీస్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను ఆతిథ్య ఇంగ్లండ్ జట్టు 3-0తో చేజిక్కించుకొని క్లీన్‌స్వీప్ చేసింది. మంగళవారం రాత్రి జరిగిన మూడో, చివరి వన్డేలో ఇంగ్లండ్ జట్టు ఏడు వికెట్ల తేడాతో వెస్టిండీస్‌పై ఘన విజయం సాధించింది. వర్షం కారణంగా 40ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ నిర్దేశించిన 246పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లండ్ జట్టు కేవలం మూడు వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. జేమీ స్మిత్(64బీ 28బంతుల్లో) తొలి అర్ధసెంచరీకి తోడు డకెట్(58) తొలి వికెట్‌కు 93పరుగులు



జతచేశారు. ఆ తర్వాత రూట్(44) బ్యాటింగ్‌లో రాణించగా.. కెప్టెన్ బ్రూక్(26), బట్లర్(41) మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించారు. విండీస్ నిర్దేశించిన లక్ష్యాన్ని ఇంగ్లండ్ 29.4ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి 246పరుగులు చేసి గెలిచింది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్‌ను ఇంగ్లండ్ బౌలర్లు నిలువరించారు. ఆదిల్ రషీద్(3/40)కి తోడు మహమూద్, కర్సే, పోట్స్ రెండేసి వికెట్లతో కట్టడి చేశారు. వెస్టిండీస్ బ్యాటర్లలో మోటీ(61), రూథర్‌డ్‌ఫోర్డ్(70) అర్ధసెంచరీలతో రాణించగా.. జోసెఫ్(41) ఫర్వాలేదనిపించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ జేమీ స్మిత్‌కు, సిరీస్ జో రూట్‌కు దక్కాయి. ఇరుజట్ల మధ్య మూడు టి20ల సిరీస్ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది.

## అరుదైన కలయికకు 'లైఫ్' ఇస్తుందా

మూవీ లవర్స్ ఎదురు చూస్తున్న బిగ్ డే వచ్చేసింది. కమల్ హాసన్, దర్శకుడు మణిరత్నం కలయికలో రూపొందిన థగ్ లైఫ్ ఇవాళ థియేటర్లలో అడుగు పెట్టింది. కర్ణాటక భాషకు సంబంధించి కమల్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో నిషేధం విధించడంతో దీని మీద ఫోకస్ మరింత పెరిగింది. నాయకుడు లాంటి ఎవర్ గ్రీన్ క్లాసిక్ వచ్చిన 38 సంవత్సరాల తర్వాత రిపీటైన కాంబో కావడంతో అభిమానుల్లో ఓ రేంజ్ లో అంచనాలున్నాయి. అడ్వాన్స్ బుకింగ్స్ విక్రమ్ స్థాయిలో లేకపోయినా ఈ మధ్య కాలంలో సౌత్ సినిమాల పరంగా ఎక్కువ ట్రెండ్ అయిన మూవీ ఇదేనని చెప్పాలి. యుఎస్ ప్రీమియర్ల నుంచి మిశ్రమ స్పందన వినిపిస్తున్న నేపథ్యంలో ఇండియా టాక్ ఎలా ఉండబోతోందనేది కీలకం కాబోతోంది. తెలుగు వరకు ఏమంత బజ్ కనిపించకపోవడం కొంత ఆందోళన కలిగించే విషయమే కానీ విక్రమ్ లాగా రెస్పాన్స్ వస్తే అమాంతం పికప్ చూడొచ్చు. పైగా బాక్సాఫీస్ ఖాళీగానే ఉంది. చెప్పుకోదగ్గ పోటీ లేదు. ఈ అవకాశాన్ని వాడుకుంటే భారీ వసూళ్లు చూడొచ్చు. మూడు దశాబ్దాల ఎదురు చూపులకు బ్రేక్ వేస్తూ కమల్ మణిరత్నం కలవడం బాగుంది కానీ ఇంత అంచనాలను ఏ మేరకు తట్టుకుంటుందనేది వేచి చూడాలి. ఏఆర్ రెహమాన్ సంగీతం కోసం చూస్తున్న ఫ్యాన్స్ భారీగానే ఉన్నారు. కర్ణాటక వివాదంలో క్షమాపణ చెప్పకుండా చాలా దూరం తీసుకెళ్లిన కమల్ హాసన్ కు ఆ రాష్ట్రంలో బ్యాన్ కావడం వల్ల జరిగిన నష్టం వాళ్ళకేనని నిరూపించాలంటే ఇది బ్లాక్ బస్టర్ కావాలి. లేదంటే రివర్స్ లో ట్రోలింగ్ లాంటివి చవి చూడాల్సి రావొచ్చు. త్రిష, అభిరామి, శింబు, అశోక్ సెల్వన్, నాజర్ లాంటి క్యాస్టింగ్ హైప్ ని పెంచింది.





## ఓజికి ఎలాంటి బ్రేకులు లేవు కానీ..

హరిహర వీరమల్లు సంగతేమో కానీ పవన్ కళ్యాణ్ అభిమానులు విపరీతమైన అంచనాలు పెట్టుకున్న సినిమా ఓజి. సెప్టెంబర్ 25 విడుదల తేదీని ఆల్రెడీ ప్రకటించేయడంతో దానికి అనుగుణంగా బ్యాలన్స్ షూటింగ్ ని పరుగులు పెట్టిస్తున్నారు. ఇటీవలే ముంబైలో కీలక ఎపిసోడ్స్ షూట్ చేశాడు దర్శకుడు సుజిత్. విలన్ ఇమ్రాన్ హష్మీకి డెంగ్యూ రావడం వల్ల కొంత ఇబ్బంది తలెత్తింది కానీ ఎట్టకేలకు తన కాంబో సీన్లు దాదాపు పూర్తి చేసినట్టు సమాచారం. రేపటి నుంచి ప్రారంభం కాబోయే విజయవాడ షెడ్యూల్ ని పది రోజుల పాటు జరపనున్నారు. ఇక్కడితో పవన్ కళ్యాణ్ కు సంబంధించిన బాధ్యత పూర్తయినట్టే. థాయ్ లాండ్ లో ఒక రెండు రోజుల వర్క్ ఉంది కానీ దానికి వెళ్తారా లేదానేది ఇంకా తెలియాల్సి ఉంది. ఈ నెలాఖరు నుంచి పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగవంతం చేయబోతున్నారు. పవన్ ఫ్లాష్ బ్యాక్ కు సంబంధించి కొన్ని డీ ఏజింగ్ సన్నివేశాలు ఉండటం వల్ల వాటి మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోబోతున్నట్టు వినికిడి. ఇదే తరహాలో గుడ్ బ్యాగ్ అగ్లీ చూపించిన అజిత్ లుక్స్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. దానికి మించిన స్థాయిలో ఓజిలో డిజైన్ చేశారని చెబుతున్నారు. ప్రియాంక అరుళ్ మోహన్ తో ఇంకో సాంగ్ బ్యాలన్స్ ఉన్నప్పటికీ ఇప్పుడది లేకపోయినా కథకు వచ్చే ఇబ్బందేం లేదు కాబట్టి తీసే ఆలోచన డ్రాప్ అయినట్టు తెలిసింది. అంతా ఒక పద్ధతి ప్రకారం ప్రణాళికతో జరిగిపోతుంది. అయితే సెప్టెంబర్ 25 విడుదలకు కట్టుబడటం గురించి ఫిలిం నగర్ వర్గాల్లో రకరకాల చర్చలు జరుగుతున్నాయి. ఎందుకంటే అఖండ 2 ఆ డేట్ నుంచి తప్పుకునే ఆలోచన లేదని నందమూరి వర్గాల్లో వినిపిస్తోంది. బయ్యర్లు మాత్రం డిసెంబర్ అయితే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు.



## వార్ 2 దర్శకుడి చేతికి ధూమ్ 4

బైక్ ఛేజింగ్ థ్రిల్లర్ అనే కొత్త జానర్ కి శ్రీకారం చుట్టిన సినిమాగా ధూమ్ కు బాలీవుడ్ లోనే కాదు ఇతర భాషల్లోనూ భారీ ఫ్యాన్స్ ఉన్నారు. మొదటి రెండు భాగాల్లో నటించిన జాన్ అబ్రహం, హృతిక్ రోషన్ కు వచ్చిన పేరు చూసి థర్డ్ పార్ట్ అమీర్ ఖాన్ ఏరికోరి మరీ నటించాడంటే దాని రేంజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఇదంతా జరిగి పన్నెండు సంవత్సరాలు గడిచిపోయాయి. 2013లో ధూమ్ 3 రిలీజయ్యాక మళ్ళీ కొనసాగింపు గురించి ఎలాంటి వార్తలు రాలేదు. ఇప్పుడా దిశగా అడుగులు పడుతున్నాయని సమాచారం. ప్రస్తుతం వార్ 2 తీస్తున్న దర్శకుడు అయాన్ ముఖర్జీకి ఆ బాధ్యతలు ఇస్తున్నట్టు ముంబై రిపోర్ట్. నిజానికి వార్ 2 కాగానే అయాన్ ముఖర్జీ బ్రహ్మాస్త్ర 2 తీయాలి. కానీ ప్రస్తుతమున్న పరిస్థితుల్లో అంత బడ్జెట్ కేటాయించలేమని, ఇంకొంత సమయం తీసుకుందామని నిర్మాత కరణ్ జోహార్ ప్రతిపాదించడంతో దాని స్థానంలో యష్ రాజ్ ఫిలిమ్స్ ధూమ్ 4కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. మెయిన్ లీడ్ గా రన్బీర్ కపూర్ ఎప్పుడో ఓకే చెప్పాడు. కథ పూర్తిగా వినకుండానే అయాన్ మీద నమ్మకంతో గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఇదంతా యానిమల్ టైంలోనే జరిగింది. ఇప్పుడు రన్బీర్ కు పెరిగిన ఇమేజ్ దృష్ట్యా ధూమ్ 4 కనక చేస్తే అంచనాలు ఓ రేంజ్ లో పెరిగిపోతాయి. అందుకే ఈ కాంబో మీద వర్క్ జరుగుతోందని సమాచారం. అసలు దీనికన్నా ముందు అయాన్ ముఖర్జీ వార్ 2తో ప్రూవ్ చేసుకోవాలి. టీజర్ లో జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ లని చూపించిన విధానం, విఎఫ్‌ఎక్స్ లోపాలు అతని మీద క్రిటిసిజం తీసుకొచ్చాయి. వాటిని పోగొట్టుకుని బ్లాక్ బస్టర్ సాధిస్తేనే అయాన్ మీద ఎంతైనా ఖర్చు పెట్టొచ్చనే నమ్మకం మరింత పెరుగుతుంది.

## హీరోయిన్లు ఆట బొమ్మలు కాదు

హీరోయిన్ నిత్యా మీనన్ సోషల్ మీడియాలో ఒక్కోసారి ఉన్నట్టుండి ఫైర్ అవుతూ ఉంటుంది. ఇప్పుడు కూడా అలాంటి సందర్భమే వచ్చింది. తన తప్పు లేకుండా ట్రోలింగ్ చేస్తున్న ఓ బ్యాచ్ కు ఆమె తిరుగులేని కౌంటర్ ఇచ్చింది. ఇంతకీ విషయం ఏంటంటే.. ఇటీవల ఓ కార్యక్రమానికి హాజరైంది నిత్యా మీనన్. అక్కడికి ఆమె అభిమానులు చాలామంది వచ్చారు. ఓ అభిమాని, ఆమెకు దగ్గరగా వెళ్లాడు. షేక్ హ్యాండ్ ఇవ్వడానికి ప్రయత్నించాడు. కానీ నిత్యామీనన్ మాత్రం షేక్ హ్యాండ్ ఇవ్వలేదు. అతడికి రెండు చేతులతో నమస్కారం పెట్టి వెళ్లిపోయింది. ఆ వెంటనే స్టేజ్ ఎక్కిన ఆమె, ఓ నటుడిని మాత్రం కౌగిలించుకొని షేక్‌హ్యాండ్ ఇచ్చింది. దీనిపై చాలామంది ఆమెను విమర్శించారు. ఈ విమర్శలపై నిత్యా మీననే స్పందించింది. చాలామంది మమ్మల్ని ఈజీగా టచ్ చేయొచ్చనే ఆలోచనతో ఉంటారని, హీరోయిన్లు ఆట బొమ్మలు కాదనే విషయాన్ని అంతా గుర్తించాలంటూ కౌంటర్ ఇచ్చింది.



Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in